మీ ఆత్మీయులలో... స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 04-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 278 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విశాఖ ఉక్కు కోసం సంఘటితంగా పోరాడుదాం

- రెండవ రోజు ధర్నాలో ఏపీ భవన్ వద్ద విజయసాయి రెడ్డి
- ఢిల్లీలో రెండో రోజు విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల నిరసన
- స్టీల్ ప్లాంట్ కార్మికులకు మద్దతు తెలిపిన వైయస్ఆర్‌సీపీ ఎంపీలు



న్యూఢిల్లీ : విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు ఢిల్లీలో వరుసగా రెండో రోజు నిర్వహిస్తున్న ధర్నాకు వైయస్ఆర్‌సీపీ కాంగ్రెస్ ఎంపీలు మద్దతు ఇచ్చారు. ఆంధ్రా భవన్ ఆవరణలో మంగళవారం ఉక్కు కార్మికులు చేపట్టిన ఆందోళనకు వారు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీ పార్లమెంటరీ పార్టీ నాయకులు వి.విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ఉక్కు కార్మికులకు భరోసా ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉక్కు కార్మిక సంఘాలు తలపెట్టిన ఈ ఉద్యమాన్ని ఒక ఏడాది పాటు ఇదేలా కొనసాగిస్తే సార్వత్రిక ఎన్నికలకు గడువు దగ్గర పడుతుంది. ఎన్నికలు ముందు పెట్టుకుని ఏ ప్రభుత్వమూ ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకోదని వి.విజయసాయి రెడ్డి అన్నారు. ఒక సంవత్సరం పాటు దీన్ని కొనసాగించాలంటే మనం అందరం కలిసి సంఘటితంగా పోరాటం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు.

అవసరమైతే మీరు కోర్టులను ఆశ్రయించి ఈ ప్రక్రియపై స్టే తీసుకురావడానికి ప్రయత్నించండి. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించాలన్న ప్రభుత్వం నిర్ణయంలోనే అనేక అవకతవకలు ఉన్నాయి. అవన్నీ ప్రభుత్వంలోని పెద్దలకు తెలుసు. కాబట్టి న్యాయస్థానాల్ని ఆశ్రయించి ఈ ప్రైవేటీకరణ ప్రక్రియను నిలిపివేయడానికి ప్రయత్నాలు చేయమని అన్నారు. ఉక్కు కార్మికుల పోరాటంలో మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుంది. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి విశాఖ ఉక్కు కార్మికులు, ఉద్యోగుల ప్రయోజనాలు కాపాడాలని ఎల్లవేళలా కోరుకుంటున్నారు.

ఉక్కు కార్మికుల పోరాటానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి. మీ వెంట ఉండి మేం నడుస్తాం. మా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు అంతా సోమవారం, మంగళవారం ధర్నాలో పాల్గొనటం జరిగింది. మీ వెంట నిలబడి మీతో కలిసి పోరాడుతామని ఈ సందర్భంగా మీ అందరికీ హామీ ఇస్తున్నా అని విజయసాయి రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## అయితే అమ్మకం...కాదంటే మూసివేతే

### పీఎస్‌యూలపై ఇదే ప్రభుత్వ విధానం

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థలను సాధ్యమైతే ప్రైవేటీకరించడం... కుదరని పక్షంలో వాటిని శాశ్వతంగా మూసివేయడం నూతన పబ్లిక్ సెక్టర్ విధానమని ఆర్థిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ భగవత్ కరాద్ స్పష్టం చేశారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్సార్సీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (ఆర్ఐఎన్ఎల్) ప్రైవేటీకరణ గురించి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఆర్ఐఎన్ఎల్‌లో నూరు శాతం ప్రభుత్వ వాటాలను ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి

తరువాయి 2లో..

#### గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉపయోగకరంగా

## డిజిటల్ లైబ్రరీలు ఉండాలి

- తొలి విడతలో 4,530 డిజిటల్ లైబ్రరీల నిర్మాణం
- గ్రామాలకు మంచి సామర్థ్యం గల ఇంటర్నెట్ కోసం ప్రభుత్వం చర్యలు
- ఆగస్టు 15న పనులు ప్రారంభించేలా కార్యాచరణ
- ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: వర్క్ ఫ్రం హోం కాన్సెప్ట్‌ను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఐటీ శాఖ, డిజిటల్ లైబ్రరీపై సీఎం వైఎస్ జగన్ మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. గ్రామాలకు మంచి సామర్థ్యం గల ఇంటర్నెట్ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్‌తోపాటు.. గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉపయోగకరంగా డిజిటల్ లైబ్రరీలు ఉండాలని అధికారులకు సూచించారు. డిజిటల్ లైబ్రరీల్లో కామన్ ఎంట్రన్స్ టెస్టులతోపాటు.. అన్ని రకాల పోటీల పరీక్షలకు అందుబాటులో స్టడీ మెటీరియల్ ఉండాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, ఆర్‌బీకేలకూ ఇంటర్నెట్ సదుపాయం అందించాలని, నిరంతరం ఇంటర్నెట్ కల్పించే దిశగా చర్యలు తీసుకోవా లని సీఎం అధికారులకు సూచించారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ

తరువాయి 2లో..

## ఈనెల 20న గీతం స్నాతకోత్సవం

విశాఖపట్నం : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 12వ స్నాతకోత్సవాన్ని ఈ ఏడాది ఆగష్టు 20వ తేదీన నిర్వహించనున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేకరన్ తెలిపారు. గీతం విశాఖ ప్రాంగణం నుంచి 2020-21 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కి టెక్చర్, సైన్స్, లా, మేనేజ్‌మెంట్ తదితర కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు స్నాతకోత్తర పట్టాకు దరఖాస్తు చేసుకో వాల్సిందిగా సూచించారు. గీతం వెబ్‌సైట్

తరువాయి 2లో..

## ఆస్తి పన్ను పెంపుపై ప్రతిపక్షాలవి అసత్య ఆరోపణలు



అమరావతి: ఆస్తి పన్ను పెంపుపై ప్రతిపక్షాలవి అసత్య ఆరోపణలు చేస్తున్నాయని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. దళారులు లేకుండా పారదర్శక పన్ను విధానం రూపొందించినట్లు ఆయన తెలిపారు.

ఇతర రాష్ట్రాల్లోని పన్ను విధానాలనూ పరిశీలించి, అత్యుత్తమ పన్ను విధానాన్నే రాష్ట్రంలో తీసుకొచ్చామని మంత్రి బొత్స పేర్కొన్నారు. తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధికి అదనంగా రూ.123 కోట్లు కేటాయించినట్లు మంత్రి బొత్స వెల్లడించారు.

## ఏపీలో కొత్తగా 1,546 కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో కరోనా ఉధృతి క్రమంగా తగ్గుతుంది. గడిచిన 24 గంటల్లో ఏపీలో 69,606 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 1,546 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. గత 24 గంటలలో కరోనా బారిన పడి 18 మంది మృత్యువాతపడ్డారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 13,428 కు చేరింది. గడిచిన 24 గంటల్లో 1,940 మంది కోవిడ్ నుంచి కోలుకుని క్షేమంగా డిశ్చార్జ్ అవ్వగా, ఇప్పటివరకు 19,37,956 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంగళవారం కరోనాపై హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్



(ఫైల్ ఫోటో)

అమరావతి: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఎల్లప్పుడూ ఆయన సంతోషంగా జీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్ మంగళవారం ట్వీట్ చేశారు.

## చంద్రబాబు నిర్వాకంతోనే పెట్రోల్ ధరలు పెరిగాయి

### వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



తాడేపల్లి: ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు టీడీపీకి లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. చంద్రబాబు నిర్వాకంతోనే పెట్రోల్ ధరలు పెరిగాయని చెప్పారు. 2015లోనే చంద్రబాబు పెట్రోల్, డీజిల్‌పై రూ.4 అదనంగా పెంచారని వివరించారు. పెట్రోల్, డీజిల్ ధరలపై టీడీపీ విమర్శలు హాస్యాస్పదమని తెలిపారు. చంద్రబాబు హయాంలో ఆర్టీసీ ఛార్జీలు కూడా పెంచారని గుర్తుచేశారు. ఆయన హయాంలో రాష్ట్రంలో కరోనా పరిస్థితులు లేవు అని పేర్కొన్నారు. తాడేపల్లిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సజ్జల మాట్లాడుతూ..


తరువాయి 2లో..

## ఎంఎస్ఎంఈలపై విద్యుత్ ఛార్జీల భారం

### రాజ్యసభలో ఐబీసీ బిల్లుపై చర్చలో విజయసాయిరెడ్డి ఉద్ఘాటన

న్యూఢిల్లీ : చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంస్ఎంఈ) అధిక విద్యుత్ చార్జీల భారంతో కుంగిపోతున్నాయి. అవి చేసే మొత్తం ఖర్చులో అత్యధిక భాగం విద్యుత్ చార్జీల చెల్లింపులకే అవుతోంది. విద్యుత్ చార్జీల భారంతో వాటి ఆర్థిక మనుగడకే ముప్పు వాటిల్లుతోంది. ఈ విషమ పరిస్థితి నుంచి గట్టెక్కించేందుకు ఇంధన సామర్థ్యం కలిగిన ప్రాజెక్టులలో పెట్టుబడులు పెట్టేలా ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వం సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. ఇన్సాల్వెన్సీ అండ్ బాంక్రప్టసీ కోడ్ (సవరణ) బిల్లుపై ఈరోజు రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన ప్రసంగించారు. ఎంఎస్ఎంఈలకు సంబంధించిన వివాదాలను స్వల్ప ఖర్చుతో త్వరితగతిన పరిష్కరించేందుకు ఉద్దేశించిన ఈ బిల్లుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తోందని ఆయన తెలిపారు. ఎంఎస్ఎంఈల వివాదాలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా ఆయా సంస్థలలో పని చేసే సిబ్బంది ఉద్యోగాలు కోల్పోకుండా కాపాడవచ్చని అన్నారు. ఎంఎస్ఎంఈలకు

తరువాయి 2లో..





# యాంత్రీకరణ దిశగా రైతులు అడుగు వేయాలి



శ్రీకాకుళం : యాంత్రీకరణ దిశగా రైతులు అడుగు వేయాలని శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. శ్రీకాకుళం రూరల్ మండలం లంకం గ్రామంలో అగ్రికల్చర్ పరిశోధన కేంద్ర (రాగోలు) సౌజన్యంతో మంగళవారం శాసనసభ్యులు ధర్మాన ప్రసాదరావు వరి నాటు వేసే యంత్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరినాటు వేసే యంత్రం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతులు వరి నాటు వేసే యంత్రం ద్వారా నాటు వేస్తే తక్కువ సమయంలో అధిక విస్తీర్ణంలో నాటు వేయవచ్చన్నారు. కూలీలు సైతం తక్కువగా ఉపయోగపడతారని, పని ముట్లను ఉపయోగిస్తే ఖర్చు ఆదా అవుతుందన్నారు. అగ్రికల్చర్ పరిశోధన కేంద్ర ( రాగోలు ) వారి సౌజన్యంతో విత్తనాలు వేసి - కోత వరకు బాధ్యత తీసుకునే కార్యక్రమం, యంత్రం ద్వారా నాటు వేయటం వల్ల కలిగే లాభాలను రైతులకు శాస్త్రవేత్త డా.పి.వి.వి. సత్యనారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పద్మావతీ, ఆచార్య ఎన్.జి రంగ బోర్డ్ సభ్యులు డా. నేతాజీ, ఏఎంసీ చైర్మన్ ముకళ్ల తాత, మాజీ ఎంపిపి అంబటి శ్రీనివాస్ బాబు, సర్పంచ్ ప్రతినిధి చిట్టి రవికుమార్, మాజీ జెడ్పిటిసి సభ్యులు చిట్టి జనార్ధన, సర్పంచ్ గెదల చంగల్ రావు, అల్లు లక్ష్మీనారాయణ, గోండు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

**- ఎమ్మెల్యే నాగిరెడ్డి**



గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకునేందుకు విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో నిర్వాసితులు చేస్తున్న దీక్షలకు, పోరాటాలకు కేంద్రంలో చలనం లేకపోవడం దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయకుండా ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద విశాఖ స్టీల్ ఉక్కు అఖిల పక్ష పోరాట పరి రక్షణ కమిటి మరియు కార్మికులు అందరూ ఈ నెల 2,3 తేదీలలో నిర్వహిస్తున్న దీక్షకు సంఘీభావం తెలుపుతూ మంగళవారం కూర్మన్నపాలెం స్టీల్ ప్లాంట్ వద్ద వైయస్సార్ సిపి పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎన్నేటి రమణ ఆధ్వర్యంలో 173 రోజులుగా నిర్వాసితులు చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణం జరిగి నాలుగు దశాబ్దాలు అయనప్పటికి నిర్వాసితులకు ఇచ్చిన హామీల ను నేటికీ నెరవేరాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ కార్డు కలిగిన ప్రతి నిర్వసితునికి శాశ్విత పరిస్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఎన్నేటి రమణ మాట్లాడుతూ సుమారు 26 వేల ఎకరాల భూమిని నిర్వసితుల నుండి తీసుకుని స్థాపించిన విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఇప్పుడు వేరే వాళ్ళకి అమ్మడం దుర్మార్గమన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఇటు నిర్వసితులకు అటు కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని మిగిలిన సుమారు 8 వేల 500 మంది నిర్వసితులకు ఉపాధి కలిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమలో ఎన్నేటి కుమారి, సిహెచ్ వి రమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పాలు, దాసరి అప్పుడు, అడారి శ్రీను, గాలి ఆనంద్, బోండా గోవిందరాజులు, సుబ్బవరపు ఈశ్వర్రావు, గిరాడ అప్పన్న, సత్యవతి, కనక, బ్రహ్మం, పార్వతి, ఐధ్వ, 87 వ వార్డ్ వైస్సార్సీపీ మహిళలు, స్టీల్ కార్మికులు, ఆర్ యం హెచ్ పి డిపార్ట్మెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం దేనికైనా సిద్ధం



గాజువాక: విశాఖ స్టీల్ ఉక్కు అఖిల పక్ష పోరాట పరి రక్షణ కమిటి, కార్మికులు ప్రవేటి కరణకు వ్యతిరేకం గా ఢిల్లీ వెళ్లి జంతరుమంతర్ వద్ద చేస్తున్న ధర్నా లో పాలుగొన్న వారికీ సంఘీ భావం తెలుపుటకు అఖిల పక్ష పోరాట కమిటీ ఆధ్వర్యంలో కుర్మన్నపాలెం సెంటర్ లో మంగళవారం నిర్వహించిన 173 రోజు రిలే దీక్ష ను గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి సందర్శించి మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కు దేనికయినా సిద్ధమన్నారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు వైకాపా ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందన్నారు.

దీనిపై ఇప్పటికే రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి సారథ్యంలో ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద మహాధర్నా చేపట్టారన్నారు.

ఈ కార్యక్రమలో 87వ వార్డు వైస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఎన్నేటి రమణ, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పాలు, ఎన్నేటి కుమారి, దాసరి అప్పుడు, అడారి శ్రీను, గాలి ఆనంద్, బోండా గోవిందరాజులు,సుబ్బవరపు ఈశ్వర్రావు, గిరాడ అప్పన్న,కి. సత్య వతి, కనక, బ్రహ్మం, ఐధ్వ, 87వ వార్డ్ వైస్సార్సీపీ మహిళలు, స్టీల్ కార్మికులు, ఆర్ ఎం హెచ్ పి డిపార్ట్మెంట్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన



శ్రీకాకుళం : కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జిల్లా ఎస్పీ అమిత్ బర్ధార్ మంగళవారం పరిశీలించారు. ఈ నెల 7వ తేదీన పొందూరు రానున్న నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంస్థ మరియు సొసైటిను సందర్శించారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేయునున్న సభా స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లు, బందోబస్తు తదితర కార్య్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఐ.కిషోర్, డిఎస్పీ మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలవనున్న సీఎం జగన్

అమరావతి: ఏపీ గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేపు(బుధవారం) సాయంత్రం మర్యాదపూర్వకంగా కలవనున్నారు. కాగా, మంగళవారం గవర్నర్ పుట్టిన రోజు సందర్భంగా సీఎం వైఎస్ జగన్ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, ఎల్లప్పుడూ ఆయన సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు సీఎం వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## భీమిలి నియోజక వర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి అవంతి శ్రీనివాసరావు



భీమునిపట్నం : భీమిలి నియోజక వర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. జీ వి ఎం సి రెండవ వార్డ్ పరిధిలోని స్థానిక 8వ వార్డులో 80 లక్షలతో జాతీయ ఆరోగ్య పథకం నిధులతో నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, జోన్ 1 పరిధిలోని 4వ వార్డులో 80 లక్షలతో జాతీయ ఆరోగ్య పథకం నిధులతో నిర్మిస్తున్న పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తిమ్మాపురంలో పది లక్షలతో సిమెంట్ రోడ్లు, కాలువల నిర్మాణ పనులకు, మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అవంతీ మాట్లాడుతూ పేదవారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ఏడాది కాలంలో 8వ వార్డులో

6.42కోట్ల అభివృద్ధి జరిగిందని అన్నారు. పేదవారికి సాయం, ప్రభుత్వ ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కరోనా సంక్షోభ సమయంలోనూ పథకాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. సంక్షేమ క్యాలెండర్ అమలు చేస్తూ హామీ ఇచ్చిన ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తున్నారని అన్నారు.

జీవీఎంసీ పరిధిలో కలిసిన తర్వాత చేపలుప్పాడ తోపాటు ఇక్కడి పంచాయితీలు అభివృద్ధి చెందాయని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి పెద్దపీట వేస్తున్నారని ఈసందర్భంగా మంత్రి అన్నారు. స్థానికంగా మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయని అన్నారు. విశాఖ పరిపాలనా రాజధాని అయిన తర్వాత ఈ ప్రాంత రూపురేఖలు మారి పోతాయని అన్నారు. జీవీఎంసీలో కలవకముందు కలిసిన తర్వాత అభివృద్ధిని ప్రజలకు చూపాలని స్థానిక నేతలకు, అధికారులకు మంత్రి సూచించారు. స్థానికంగా ఇళ్ల స్థలాలకు ఇబ్బందులు పడుతున్న 300 మంది సమస్యను సెప్టెంబర్ 1వ తేదీకల్లా పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకట కుమారి, జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాము, ఎమ్మార్వోలు నరసింహ మూర్తి, కార్పొరేటర్లు లొడగల అప్పారావు, డి.కొండబాబు, తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజీ తరువాయి

# ఎంఎస్ఎంఈలపై విద్యుత్ చార్జీల భారం

22 వేల కోట్ల బకాయిలు... దేశంలో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ రంగ సంస్థలు, వివిధ మంత్రిత్వ శాఖల నుంచి ఎంఎస్ఎంఈలకు దాదాపు 22 వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. బకాయిల చెల్లింపులు నిలిచిపోవడంతో తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వం ముందుగా ఆ బకాయిలను చెల్లించి ఎంఎస్ఎంఈలను ఆదుకోవాలని శ్రీ విజయసాయి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శంగా తీసుకోండి.... ఇంధన పొదుపు ద్వారా ఎంఎస్ఎంఈలను ఆదుకునే విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలు చేస్తున్న విధానాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విజయసాయిరెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇప్పటి వరకు 2 వేల కోట్ల రూపాయల విలువైన 3 వేల మెగా వాట్ల విద్యుత్‌ను ఆదా చేసింది. మొత్తం విద్యుత్ డిమాండ్‌లో 25 శాతం విద్యుత్‌ను ఆదా చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంధన ఆదా చర్యలు చేపట్టిన ఎంఎస్ఎంఈలకు సాయపడేందుకు వడ్డీ రాయితీ పథకం కింద 5 శాతం గ్రాంట్లను విడుదల చేయాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన డిమాండ్‌ను ప్రభుత్వం పరిశీలించాలని ఆయన కోరారు.

**మహిళలను ప్రోత్సహించాలి...**

ఎంఎంస్ఎంఈ రంగంలో మహిళలు ప్రవేశాన్ని ప్రోత్సహించే అంశంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. కరోనా మహమ్మారి కారణంగా మహిళలు సారథ్యం వహించే ఎంఎస్ఎంఈలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో అవి త్వరతిగతిన కోలుకునేందుకు ప్రత్యేక పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ విషయంలో వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సాయం చేసిన విషయాన్ని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు 24 లక్షల మంది మహిళలకు 8 వేల కోట్ల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించింది. ఇది కాకుండా మహిళలు నిర్వహించే ఎంఎస్ఎంఈలకు పెట్టుబడి సాయం, మార్కెట్‌తో అనుసంధానం, సాంకేతికపరమైన సాయం అందించేందుకు పలు కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఎంవోయూలు కుదుర్చుకుంది. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, వారు ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఇలాంటి పథకాలను ప్రారంభించాలని కోరారు. ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌తో ఎంఎస్ఎంఈలకు మేలు... పెట్టుబడి సాయం, వడ్డీ రాయితీ, ఖాయిలాపడిన ఎంఎస్ఎంఈలకు పరిష్కారమార్గం చూపించేందుకు ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఈ తరహా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి బ్యాంక్ (సిడ్బీ)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఎంఎస్ఎంఈ రంగానికి ఊతమిచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కూడా ఈ తరహా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లను పైలట్ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని విజయసాయి రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ బిల్లు ద్వారా బ్యాంక్‌ల రికార్డులు ప్రక్షాళన చేయడానికి వీలు కలుగుతుంది. ఎంఎస్ఎంఈ వివాదాల పరిష్కారం వలన బ్యాంక్‌లు మొండి బకాయిల ఖాతాలను శాశ్వతంగా మూసేసి రికార్డులను ప్రక్షాళన చేసుకోవచ్చు. అలాగే అనేక ప్రభుత్వ రంగ బ్యాంకును మోసం చేసి పార్లమెంట్‌లో వచ్చి కూర్చున్న కొందరి సభ్యుల మోసాలకు కూడా శాశ్వతంగా తెర దింపి బ్యాంకులు క్లీన్ ఖాతాలను నిర్వహించవచ్చని అన్నారు.

**గ్రాడ్యుయేట్ విద్యార్థులకు ఉపయోగకరంగా డిజిటల్ లైబ్రరీలు ఉండాలి**

డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని, తొలి విడతలో 4,530 డిజిటల్ లైబ్రరీల నిర్మాణం చేపట్టాలన్నారు. ఆగస్టు 15న పనులు ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. ఈలోగా స్థలాలు గుర్తించి హ్యాండోవర్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నాటికి డిజిటల్ లైబ్రరీల పనులు పూర్తయ్యేలా.. ప్రణాళికలు సిద్ధం చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ సమావేశంలో మంత్రి గౌతమ్‌రెడ్డి, ఐటీ, ఫైబర్ నెట్, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నిర్వాకంతోనే పెట్రోల్ ధరలు పెరిగాయి

'బాబు హయాంలో ధరలు పెరిగినప్పుడు ఎల్లో మీడియా ఏం చేసింది? బాబు హయాంలో రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. బాబు అడ్డంగా దోచుకోవడం వల్లే ఈ పరిస్థితి. రెవెన్యూ తగ్గినా సీఎం జగన్ ప్రజలపై భారం మోపలేదు' అని స్పష్టం చేశారు.

**ప్రజా ఆరోగ్యం కంటే ఏదీ ముఖ్యం కాదు**

ఈ సమయంలో అమర్‌రాజా కంపెనీ వ్యవహారంపై స్పందించారు. 'అమర్‌రాజ్ కంపెనీ విషపూరితమైన కాలుష్యం వెదజల్లుతోంది. ప్రజల ఆరోగ్యం కంటే ప్రభుత్వానికి ఏదీ ముఖ్యం కాదు. పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని కోర్టు హెచ్చరించింది. అమర్‌రాజా వ్యవహారంపై ఎల్లోమీడియా దుష్ప్రచారం చేస్తోంది. ప్రజలకు హాని కలిగించని పరిశ్రమలు ఉండాలన్నదే సీఎం ఉద్దేశం. ప్రజలకు ఇబ్బంది కలిగించే అన్ని పరిశ్రమలపై చర్యలు ఉంటాయి'.

రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం ఉందని సజ్జల తెలిపారు. చంద్రబాబు అప్పులు, కరోనా వల్ల ఆర్థిక సంక్షోభం ఏర్పడిందని వివరించారు. పేదలకు సంక్షేమ పథకాలు ఇవ్వొద్దని చెప్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి రూపాయి దుబారా అవుతుందా? అని ప్రశ్నించారు. కేంద్రం అప్పులు చేస్తుంది రాష్ట్ర బీజేపీ నేతలకు తెలియదా? అని మండిపడ్డారు.

# ఆగష్టు 20న గీతం స్నాతకోత్సవం

ద్వారా ఆగష్టు 12వ తేదీలోగా ఆన్‌లైన్‌లో స్నాతకోత్తర పట్టాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. స్నాతకోత్సవాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ కోవిడ్-19 నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తామని తెలిపారు.

# అయితే అమ్మకం...కాదంటే మూసివేతే

27న జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ (సీసీఈఏ) సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. సీసీఈఏ నిర్ణయం తీసుకున్న అనంతరం విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో వాటాల ఉపసంహణ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రధాన మంత్రిని ఉద్దేశించిన లేఖ ప్రభుత్వానికి చేరిందని చెప్పారు. ముఖ్యమంత్రి తన లేఖలో వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేస్తూ ఈ అంశంపై తమ నిర్ణయంలో ఎలాంటి మార్పు లేదని ఆయనకు తెలిపినట్లు మంత్రి వెల్లడించారు.

# సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్ విడుదల చేసిన ఇంటర్ బోర్డు

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సెప్టెంబర్‌లో జరగనున్నాయి. ఈ మేరకు ఏపీ ఇంటర్ బోర్డు సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను మంగళవారం విడుదల చేసింది. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని వెల్లడించింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్టియర్ సప్లిమెంటరీ పరీక్షలు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఇంటర్ సెకండియర్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహిస్తామని ఏపీ ఇంటర్ బోర్డు పేర్కొంది.

# శ్రీ కాశ్యప్ లో సాఫ్ట్‌స్కిల్స్ పై శిక్షణ తరగతులు



విశాఖపట్నం : రామాటాకీస్ దరి శ్రీ కాశ్యప్ డిగ్రీ కళాశాలలో 29-07-2021 నుండి 03-08-2021 వరకు జరిగిన స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ తరగతులను కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ రవి శంకర్ వర్మ జ్యోతి ప్రజల్వన చేసి ప్రారం భించారు. ఈ కార్యక్రమములో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనర్ వనజ శివ లంక విద్యార్థులకు శిక్షణ తరగ తులు ప్రారంభించారు. ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని చేరుకోవాలంటే రెస్యూమ్ ప్రిపరేషన్, సాఫ్ట్ స్కిల్స్ లలో నైపుణ్యం చాలా అవసరమని, వాటిని సరైన పద్ధతిలో ప్రదర్శిం చగలిగితే తమ లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని, తాను అనుకున్న ఉద్యోగ సోపానంలో ఉన్నత శిఖరాన్ని అధిరోహించ వచ్చని తెలియజేశారు. ప్రతి విద్యార్థి తాను అనుకున్న స్థానాన్ని చేరాలంటే భావ వ్యక్తీకరణ, మానసిక సైర్యం, ఎటువంటి ఇంటర్వ్యుని అయినా ఎదుర్కోనే దక్షత, ఎదుట వ్యక్తితో సంభాషణలో మంచి వాక్చతుర్యం ఎలా సంపాదించాలో ఈ శిక్షణా తరగతులలో తెలియజేసినారు. ఇంటర్వ్యూలలో పాల్గొనేటపుడు ఎదుట వ్యక్తిని ఎలా ఎదుర్కోవాలో, పెర్సనాలిటీ డెవలప్‌మెంట్ యొక్క ప్రాముఖ్యతను సవివరంగా ఈ శిక్షణా తరగతులలో తెలియజేశారు. విద్యార్థి యొక్క ఉద్యోగ సాధనలో క్రమశిక్షణ ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేశారు. ఈ శిక్షణా తరగతులలో మాక్ ఇంటర్వ్యూలు ఏ విధంగా ఎదుర్కోవాలో తెలియజేసే కార్యక్రమాన్ని విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించారు. మంగళవాకం జరిగిన ముగింపు కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ రవి శంకర్ వర్మ విద్యార్థులనుద్దేశించి శిక్షణా తరగతులలో నేర్చుకున్న అనుభవాన్ని సక్రమంగా వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు ఎస్.ఎస్. మూర్తి, సత్యనారాయణ, అకడమిక్ కో ఆర్డినేటర్ కె. వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ డి. శ్రీనివాస రావు, అధ్యాపక సిబ్బంది మరియు ఫైనల్ ఇయర్ బి.కాం, బిబిఏ, బిఎస్‌సి విద్యార్థులు, పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ జన్మదిన శుభ సందర్భంగా ఉమెన్స్ కాలేజీ లో మొక్కలు నాటే కార్యక్రమం

విశాఖపట్నం : మన రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ జన్మదిన శుభ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ శివ నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో...

జైల్ రోడ్ లో ఉన్న ఉమెన్స్ కాలేజీ లో మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు అందించిన వారు షవర్ ఆఫ్ బ్లెస్సింగ్ చారిటబుల్ ట్రస్ట్ వారు ఏర్పాటు చేసినారు.

ఈ కార్యక్రమంలో....

పాల్గొన్నవారు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సెక్రెటరీ కె.వి.ఆర్.కే.రాజు, రావు సెంటర్ మేనేజర్ మురళి, అలాగే షేవర్ ఆఫ్ బ్లెస్సింగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ప్రెసి డెంటు రూప, సెక్రటరీ రమణగా, ముఖ్యంగా ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.




# విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన




భీమునిపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఢిల్లీలో జరుగుతున్న నిరసనకు మద్దతుగా తగరపువలస లో సి ఐ టి యు ఇతర ప్రజా సంఘాలు మద్దతుతో నిరసన కార్యక్రమం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపా ధ్యక్షులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను పరి రక్షించక పోగా ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు అమ్మే హక్కు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి లేదని 32 మంది ప్రాణాలు త్యాగఫలం ఈ స్టీల్ ప్లాంట్ అని విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు మీద ఉందని ట్విట్టర్ ద్వారా ఈ మెయిల్ ద్వారా గా సోషల్ మీడియా ద్వారా గా తమ తమ నిరసనని కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్య క్షులు ఎస్ అప్పలనాయుడు సిఐటియు మండల కమిటీ నాయకులు రవ్వ నర్సింగరావు మండల కార్యదర్శి రాము కెవిపిఎస్ నాయకురాలు భాగం లక్ష్మి కార్మికులు పాల్గొన్నారు.

# అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణీ కార్యక్రమం




విశాఖపట్నం : నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణి కార్యక్రమము మర్రిపాలెం లో ఆంధ్ర ప్రదేశ్ పౌర సరఫరా గిడ్డంగి నందు కళాసిలుగా పనిచేయుచున్న కూలీలకు అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి కార్యక్రమము చేయడం జరిగింది. ఈ కార్యక్రమ ములో శివ ప్రసాద్ జిల్లా పౌర సరఫరా అధికారి, రాజేశ్వరి డిస్ట్రిక్ట్ మేనేజర్, ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ మరియు యదురాజా దాస అక్షయ పాత్ర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో అక్షయపాత్ర ఫౌండేషన్ సభ్యులు యదురాజా దాస మాట్లాడుతూ అక్షయపాత్ర ఫౌండేషన్ దేశవ్యాప్తంగా కరోనా కష్ట కాలములో దాతల సహకారముతో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈ రోజు 300 మంది లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని తెలిపినారు. అక్షయ పాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యములో జున్ 28 వ తేదీ నుంచి నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణి కార్యక్రమము విశాఖ మహానగరంలో పేదలకు, రోజూవారికూలీలు, పారిశుధ్య కార్మికులు, సచివాలయం వాలంటీర్స్ కు నగరములో కష్టకాలంలో తమవంతు సాయముగా దాతల సహకారముతో పంపిణి చేయడం జరుగుతుంది. నేటితో విశాఖమహానగరములో వివిధ ప్రదేశాలలో 15000 నిత్యావసర సరుకుల కిట్స్ పంపిణి చేయడం జరిగింది. నిత్యావసర సరుకుల కిట్ లో వుండు సరుకులు

1. బియ్యము 5 కేజీలు
2.కందిపప్పు 1.5 కేజీలు 3.పంచదార 1 కేజీ
4. గోధుమపిండి 1 కేజీ
5. కొమ్ము శనగలు 1 కేజీ
6. పసుపు 200 గ్రాములు
7. సాంబార్ పొడి 200 గ్రాములు
8. వంటనూనె 1 లీటర్

దాతలు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8184887108, 9010611108 కోవిడ్ వ్యాప్తి జరుగుతున్న ఈ తరుణములు భోజనము అవసరము వున్నా వారి కొరకు అక్షయ పాత్ర వారు మేము వున్నాము అని నగరములో 25 భోజన పంపిణి కేంద్రాలను ప్రారంభిచడం జరిగింది. ఈ కేంద్రాలద్వారా 12 వ తేదీ ఏప్రిల్ నుంచి ఈ రోజు వరకు 6 లక్షల పైచిలుకు భోజనములు పంపిణి చేయడం జరుగుతుంది . ఈ కార్యక్రమమును దాతల సహకారముతో ఆగస్టు 30, 2021 వరకు కొనసాగిచడం జరుగుతుంది. ఈ కార్యక్రము కొరకు సహకరించిన దాతలకు మరియు పంపిణి కార్యక్రమములో సహాయ సహ కారములు అందించుచున్న జీవీఎంసీ అధికారులకు డాక్టర్ నిష్కించిన భక్తదాస ప్రెసిడెంట్ అక్షయ పాత్ర ఫౌండేషన్ వారు ధన్యవాదములు తెలిపారు.

# ఆర్టీసీలో ఇద్దరు ఉద్యోగుల అక్రమ బదిలీపై గేట్ మీటింగ్

## యన్‌యంయు అసోసియేషన్ డిపో సెక్రటరీ జి.ఎస్ నారాయణ ఆధ్వర్యంలో నిరసన




విశాఖ జిల్లా (నర్సీపట్నం) : ఆర్టీసీ లో అధికారులు వేధింపులు అధికమయ్యా యనీ, ఉద్యోగులను అక్రమ బదిలీ చేయడం పట్ల గేట్ మీటింగ్ ఏర్పాటు చేశామని నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నర్సీపట్నం డిపో సెక్రటరీ జి.ఎస్ నారాయణ తెలిపారు. సాలూరు, పార్వతీపురం లో ఉద్యోగులను అధికారులు అక్రమ బదిలీ చేయడాన్ని విజయనగరం జోనల్ కమిటీ ఆదేశాల మేరకు...నార్త్ ఈస్ట్ కోస్ట్ రీజియన్ లో 27 ఆర్టీసీ డిపో గేటు వద్ద రెండు రోజులపాటు గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆర్టీసీ డిపో గేటు ఎదుట రెడ్ బాడ్జీలు ధరించి అసోసియేషన్ సభ్యులు కొంతసేపు ఇదే విషయంపై చర్చించారు. సమావేశంలో జోనల్ మెంబర్ బోళెం రమణ తో పాటు పలువురు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 18న ఈబీసీ ఐక్య వేదిక సదస్సు జయప్రదం చేయండి

## - సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి మొల్లి రమణ బాబు



విశాఖపట్నం : పెందుర్తి, ఎలమంచిలి నియోజకవర్గం విశాఖ అర్బన్ పశ్చిమ, గాజువాక నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి బంధం పైడిరాజు అధ్యక్షతన నూతన కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జి మొల్లి రమణ బాబు సంఘ సభ్యులకు కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రమణ బాబు మాట్లాడుతూ ఈనెల 18 వ తారీఖున విశాఖ అర్బన్ జిల్లాలో జరుగుతున్నటువంటి ఇ బి సి ఐక్యవేదిక సభను జయప్రదం చేయాలని అలాగే బీసీలకు 50% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని బీసీలకు తగిన రాయితీలు గవర్నమెంటు వారు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కార్యదర్శి టీ వెంకటరమణ పెందుర్తి నియోజకవర్గ కన్వీనర్ బండారు సోమ నాయుడు పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్ల ధన లతా, పరవాడ మండల అధ్యక్షులు చింతకాయల కుర్మయ్య యలమంచిలి నియోజకవర్గ కన్వీనర్ కొల్లి నాయుడు ఎలమంచిలి నియోజకవర్గ మహిళా కన్వీనర్ ఆదిలక్ష్మి, పరవాడ మండల నూతన అధ్యక్షులు పైడి రాజు, బీసీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వెళ్లే దారిలో అడ్డంగా ఉన్న రాళ్లపిక్కలను తొలగించాలి


రాళ్లపిక్కలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

గొలుగొండ : గొలుగొండ పిహెచ్‌సికి వెళ్లే దారిలో అడ్డంగా ఉన్న రాళ్ల పిక్కలను వెంటనే తొలగించాలని సిపిఎం నాయకులు నిరసన తెలియజేశారు. దీని వల్ల హాస్పిటల్‌కి వచ్చే రోగులు, గర్భిణీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో చికిత్స కోసం ఏ వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. ప్రాణాపాయ పరిస్థితిలో కూడా వెళ్లలేని పరిస్థితిలో ఇక్కడ వాతావరణం ఉందని, కాబట్టి సదరు కాంట్రాక్టర్ అడ్డంగా ఉన్న రాళ్లు పిక్కలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నర్సీపట్నం డివిజన్ నాయకులు అడిగర్ల రాజు, సాపిరెడ్డి నారాయణమూర్తి, గొలుగొండ మండల నాయకులు ఎన్. చిరంజీవి పాల్గొన్నారు.

# తెలుగు విభాగాధిపతిగా జర్రా అప్పారావు

## అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

ఏయూ : ఆంధ్రవిశ్వవిద్యాలయం తెగులు శాఖాధిపతిగా ఆచార్య జర్రా అప్పారావును కొనసాగిస్తూ...

ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం కార్యాలయంలో ఆచార్య జర్రా అప్పారావుకు విభాగాధిపతిగా నియామక ఉత్తర్వులను ఆచార్య ప్రసాద రెడ్డి అందజేశారు. భాషాభివృద్ధికి పాటు పడుతూ, విభాగాన్ని ప్రగతి పథంలో నడిపించాలని సూచించారు.

తనను విభాగాధిపతిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఆచార్య జర్రా అప్పారావు వీసీ ప్రసాద రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.


వీసీ ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న జర్రా అప్పారావు

## స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని

# కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

**సిఐటియు డిమాండ్**



గాజువాక: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశాఖ పట్నం స్టీల్ ప్లాంటు ను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పాత గాజువాక జంక్షన్ లో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.

స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకారణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు ఐక్య పోరాటాలు ఉదృతం చేస్తామని సీఐటీయు గాజువాక డివిజను అధ్యక్షులు జి. సుబ్బారావు హెచ్చరించారు. కేంద్ర ప్రభు త్వం అనుసరిస్తున్న కార్మిక ,రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు దేశ వ్యాప్త పిలుపు లో భాగంగా మండల కేంద్రాలు నిరసన కార్యక్రమాలలో భాగంగా మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రాస్తారోకో లో గాజువాక డివిజన్ కార్యదర్శి డి. రమణ గొలగాని అప్పారావు, ఎం. రాంబాబు, రమణ, మీనాక్షి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## ఏ రకంగా చూసినా మేలైనదే

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణం లో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

గ్రామీణ ప్రాంతాల్లో పెరిగిన వారికి సైకిల్‌తో అనుబంధం ఉంటుంది. నేను పెరిగిన ఒడిశాలోని రూర్కెలా అలాంటి అనుభూతిని ఇచ్చేదే. దాదాపు నలభయేండ్ల కిందటి ఆ జ్ఞాపకాలు ఇంకా పచ్చిగానే ఉన్నాయి. వానలో కాళ్లు దిగబడే బురద ప్రాంతాల్లో సైక్లింగ్ నాకిప్పటికీ గుర్తొస్తుంటుంది. సైకిల్‌పై నా తొలి దీర్ఘ ప్రయాణం ఒక పిక్నిక్ కోసం మిత్ర బృందంతో కలిసి 35 కిలోమీటర్లు వెళ్లడం. మా కాలేజీకి కూడా 15 కిలోమీటర్లు సైకిల్‌పై వెళ్ళేవాళ్ళం.

హైదరాబాద్‌లో సెటిలైన తరువాత పరిసరాల్లోని శామీర్‌పేట, ఫాక్స్ సాగర్, తుర్కపల్లి చెరువు, ఘట్‌కేసర్, నర్సాపూర్, లాల్‌గడి మలక్‌పేట తదితర ప్రాంతాల్లో సైకిల్‌పై పర్యటించడం మరిచిపోలేని గొప్ప అనుభూతి. నేను నా ఇంగ్లిష్ కవితల తొలి పుస్తకాన్ని (మూవింగ్ ఆన్..) తెచ్చినప్పుడు మూడునెలలపాటు ఆ ప్రదేశాలన్నింటినీ కలియదిరిగాను. అక్కడి పచ్చదనం మనిషిలోని భావుకుడిని తట్టిలేపేది.

ఈ కొవిడ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నాకు మళ్ళీ సైక్లింగ్ కోరిక చెలరేగింది. లాల్‌గడి మలక్‌పేట పరిసరాల్లో తిరిగాను. ప్రణాళిక లేని, వేగవంతమైన నగరీకరణ తెచ్చిన దుష్ఫలితాలు నన్ను దిగ్భ్రాంతికి గురిచేశాయి. గ్రామాలు కూడా నగరాల వలెనే గందరగోళంగా మారిపోతున్నాయనిపించింది. సైకిళ్ల వల్ల గ్రామాలకు మళ్ళా పల్లెదనం తేవచ్చా అనే ఆలోచన కూడా కలుగుతున్నది. ఇది బంగారు తెలంగాణ సాధనకు దోహదపడుతుందా అనే ఆలోచన కూడా కలుగుతున్నది.

సైకిల్ ఏ రకంగా చూసినా మేలైనదే. చౌకగా లభిస్తాయి. శరీరదారుఢ్యాన్ని పెంచుతాయి. బాలికలకు, మహిళలకు సాధికారత లభిస్తుంది. ప్రయాణంలో స్వతంత్రత ఉంటుంది. నిర్వహణ ఖర్చు ఉండదు. క్రీడాకారులు ఆసియా గేమ్స్, ఒలింపిక్స్‌లో పాల్గొనడానికి ఉపయోగపడుతుంది.

ఆఫీసుకు వెళ్ళడానికైనా, సంతోషం కోసమైనా పల్లెల్లో ఉన్నవారు సైకిళ్ళపై వెళ్ళే అవకాశం ఎందుకు ఉండకూడదు! ప్రతి ఊరిలో జనాభాకు అనుగుణంగా గ్రామ పంచాయితీకి కొన్ని సైకిళ్ళు కేటాయించాలి. వీటిని అందరూ వాడుకోవాలె. పొలం దగ్గరికి, బడికి పోయేవారు ఈ సైకిళ్ళను వాడుకోవచ్చు. సైకిళ్ళను మాత్రమే అనుమతించే ఆదర్శ గ్రామాలను తయారు చేసుకోవచ్చు. దీనివల్ల ఎన్నో లాభాలున్నాయి. రోడ్డు ప్రమాదాలుండవు. కాలుష్యం తగ్గుతుంది. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అసలే ఉండవు.

ఇదే వ్యూహాన్ని కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ వంటి చిన్న, మధ్యస్థాయి పట్టణాలలో అమలు చేయవచ్చు. సైకిల్‌పై వెళ్ళడాన్ని ఒక ప్రశాంతమైన ప్రయాణంగా, ఫ్యాషన్‌గా మార్చాలి. తెలంగాణలోని పలు చిన్న మధ్యతరహా పట్టణాలలో మంచి రహదారులున్నాయి. కానీ ఇవి మెల్లగా ట్రాఫిక్ జామ్ వంటి గందరగోళంలోకి జారుకుంటున్నాయి. కాలేజీలు, పాఠశాలల చుట్టూరా ఉండే కొన్ని కాలనీలను సైక్లింగ్ జోన్స్‌గా ప్రకటించుకుంటే ఉపయోగం.

సైకిల్ ఎంత ఉపయోగకరమనేది పాశ్చాత్య దేశాలను గమనిస్తే అర్థమవుతుంది. డచ్ ప్రభుత్వం ఏటా 595 మిలియన్ యూరోలను సైక్లింగ్ కోసం ఖర్చు చేస్తున్నది. అంటే ప్రతి పౌరుడికి సగటున 35 యూరోలు వెచ్చిస్తున్నది. దీనివల్ల ఒక పౌరుడు సగటున ఏటా 912 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్నాడు. దీనివల్ల వైద్యం కోసం చేసే ఖర్చు 19 బిలియన్లు మిగులుతున్నవి. ఇది జీడీపీలో 3 శాతం. తెలంగాణ వంటి ప్రగతిశీల రాష్ట్రం కూడా సైకిల్ సంస్కృతిని పెంపొందిస్తే బాగుంటుంది.

నెదర్లాండ్స్‌లో సగానికి పైగా జనాభా సైకిళ్ళపై ప్రయాణిస్తారు. బెల్జియం, జర్మనీ, నార్వే, ఇంగ్లాండ్, స్వీడన్ తదితర దేశాలలో కూడా సైకిల్ ప్రాముఖ్యం కనిపిస్తుంది. భారత్ ఎప్పుడూ పోల్చుకునే చైనాలో కూడా సైకిల్ పోకడ ఉన్నది. ప్రపంచంలోకెల్లా ఎక్కువ సైకిళ్ళు ఉన్నది షాంఘైలోనే. కార్లకన్నా సైకిళ్ళ సంఖ్యే ఎక్కువ ఉంటుందంటే ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. తెలంగాణ నుంచి ఒక అధికార బృందం ఈ దేశాలకు వెళ్ళి సైకిల్ ప్రయాణం కోసం ఏయే సౌకర్యాలు కల్పించాలి, దాని వల్ల ఎటువంటి సత్ఫలితాలు ఉన్నాయనేది అధ్యయనం చేయాలి.

ప్రపంచవ్యాప్త పోకడ నేపథ్యంలో సైకిల్ వ్యాపారం వృద్ధి చెందుతున్నది. ఈ రంగంలో తెలంగాణ ముందడుగు వేయవచ్చు. పలు సైకిల్ కంపెనీలు పదిహేను నుంచి ఇరవై శాతం మేర ధరలు పెంచాయి. సైక్లిస్టుల వస్తువులకు ఎంతో డిమాండ్ ఉన్నది.



పాత వెంకోజిపాలెం గ్రామ దేవత శ్రీ కనకమాంబ అమ్మవారు పండగ మహోత్సవం సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్టు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్లి అప్పారావు, అప్పారి గిరిబాబు, గ్రామ అధ్యక్షులు ఒమ్మి ప్రసాద్, కర్రీ శ్రీను, పల్లా శ్రీను మరియు వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ఇటీవల స్టేట్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఛైర్ పర్సన్ గా నియమితులైన డాక్టర్ పితాని అన్నవరం ప్రభావతి మంగళవారం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును సీతమ్మధారలోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించారు.

## సైబర్ నేరాలపై దృష్టి సారించండి




విజయనగరం : జిల్లాలో పెరిగిపోతున్న సైబర్ నేరాలపై జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా నూతన ఎస్పీ దీపికా పాటిల్ ని కోరారు,మంగళవారం ఉదయం ఎస్పీ కార్యాలయంలో ఆమెను సత్కరించారు,ఈ సందర్భంగా జిల్లాలో ని అనేక సమస్యలు ఆమె దృష్టి కి తీసుకువచ్చారు అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో సైబర్ నేరాలతో దగాపడిన వారు బయటకు చెప్పుకోలేక బాధలు పడుతున్నారని వృద్ధులు, పెన్షనర్లు, చదువు లేనివారు,సైబర్ నేరగాళ్ల వలకి చిక్కారని, వారికోసం ఎస్పీ కొంత సమయం కేటాయింపు చెయ్యాలని కోరినట్టు చెప్పారు, జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో జోరుగా బాల్య వివాహాలు, ప్రేమ వ్యవహారాల వలన ఎక్కువ మంది యువతులు నష్ట పోతున్నారని పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లోని యువకుల కి చట్టాలపై అవగాహన కోసం చైతన్య సదస్సులు నిర్వహించాలని,ముఖ్యంగా యువత పోలీసులతో కలిసి పనిచేయడానికి తగిన అవకాశం జిల్లా పోలీసు అధికారులు కల్పించాలని, జిల్లాలో శాంతి భద్రతల అమలుకు,కి పోలీసులు సరికొత్త విధానం అమలు చెయ్యాలని,జిల్లా నూతన ఎస్పీ దీపికా పాటిల్ ని కోరినట్టు భీశెట్టి తెలిపారు ఫ్రెండ్లీ పోలీసింగ్ పెంచడంలో,జిల్లాలో క్రైమ్ రేటు తగ్గించడంలో తమ వంతు కృషి చేస్తానని ఎస్పీ దీపికా పాటిల్ హామీఇచ్చారని భీశెట్టి తెలిపారు.

## జాయింట్ కలెక్టర్ సుడిగాలి పర్యటన



పరిశీలిస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు మండలంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాలరెడ్డి మంగళవారం సుడి గాలి పర్యటన చేశారు.

కొయ్యూరు మండలం బాలారం సమీపంలో 15 ఎకరాల్లో నిర్మించనున్న ఏకలవ్య మోడల్ స్కూల్ స్థలాన్ని పరిశీలిం చారు. అనంతరం కొండగోకిరి సచి వాలయాన్ని తనిఖీ చేశారు. ఈయన వెంట పాడేరు సబ్ కలెక్టర్ అభిషేక్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## పంచాంగం

మాసం : ఆషాడ; తిథి : ఏకాదశి మ.2.05; మృగశిర రా.తె.4.22; వ.ఉ.8.03ల 9.49.

బుధవారం 04-08-2021

**మేషం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది. మీ వాహనం, విలువైన వస్తువులు జాగ్రత్త. గృహ నిర్మాణాలు, మరమ్మతులకు అనుకూలం.మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. **వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. **మిథునం** :ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు టార్గెట్‌లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. **కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవ సరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కార మవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది. **సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమిత పడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది. **కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యో గస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహిం చటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి. **తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం. **వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమి కుల అత్యుత్సాహం అనర్థా లకు దారి తీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంత మంది మీ నుంచి ధనం లేక ఇతత్రతా సహా యం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి. **ధనుస్సు** : వృత్తి వ్యాపారు లకు అన్నివిధాలా అను కూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు. **మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొం టారు. **కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విష యాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. **మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతు లకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సా హకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కాన వస్తుంది. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

# శ్రీరామచంద్రుడు.. సాక్షాత్తు దేవుడే!

### సంకీర్తన



రాముడు చెడ్డవాడంటూ ఇటీవల కాలంలో కొందరు కొన్ని వితండవాదాలు లేవదీస్తున్నారు. రాముడే కాదు లక్ష్మణుడూ అలాంటివాడేనని కూడా దబాయిస్తున్నారు. రాముడు మంచివాడైతే సీతాదేవిని అడవులెకందుకు పంపించాడని ప్రశ్నకూడా వేస్తున్నారు. వాటన్నిటికీ సమాధానమే ఈ ప్రయత్నం. వాల్మీకిని రామాయణం రాయమని ప్రోత్సహించడానికి వస్తాడు నారదుడు. పంపా తీరంలోని వనంలో హనుమంతుడినిచూసి, ఆయన మాటపై గౌరవంవుంచి, సుగ్రీవుడితో స్నేహంచేసాడు రాముడు. తనకథ, సీత వృత్తాంతం మొత్తం ఆయనకు చెప్పాడు. చెప్పిన తర్వాత, సుగ్రీవుడు రాముడితో అగ్ని సాక్షిగా స్నేహితులయ్యారు. రాముడు వానరుడితో స్నేహం చేశాడంటే అది అతడి సౌశీల్యాతిశయం గురించి చెప్పడమే. గుహుడు హీన జాతి వాడైనా, పురుషుడైనందున అతనితో స్నేహం చేసినందువల్ల రాముడి సౌశీల్యం చెప్పడం జరిగింది. హీన స్త్రీ అయిన శబరితో స్నేహం చేయడంవల్ల రాముడు మిక్కిలి సౌశీల్యవంతుడయ్యాడు. వానరుడైన సుగ్రీవుడితో స్నేహమంటే మీదుమిక్కిలి సౌశీల్యం చూపడం జరిగింది. శ్రీరామచంద్రుడు ప్రశస్తమైన ధర్మజ్ఞానం గలవాడు. చేసిన ప్రతిజ్ఞ తప్పనివాడు. దానధర్మాలు, స్వాశ్రీతరక్షణ వల్ల లభించినయశస్సు, శత్రువులను అణచినందున వచ్చిన కీర్తిగలవాడు. సర్వజ్ఞుడు. బ్రహ్మజ్ఞాన సంపన్నుడు. ఆత్మతత్వం ఎరిగినవాడు. విష్ణువుతో సమానుడు. లోకాలను పాలించ సమర్థుడు. ప్రాణికోటిని రక్షించాలన్న కోరికున్న వాడు. ధర్మాన్ని తానాచరిస్తూ, ఇతరులతో ఆచరిం పచేసేవాడు. అలా వచ్చిన నారదుడిని, గుణవంతుడు, అతివీర్యవం తుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచార సంపన్నుడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరి కున్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శ నుడు, ఆత్మ వంతుడు, కోపాన్ని స్వాధీనంలో వుంచుకున్న వాడు, ఆశ్చర్యకరమైన కాంతిగల వాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడ-గడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో? అని పదహారు ప్రశ్నలు వేస్తాడు వాల్మీకి. నారదుడు ఆ ప్రశ్నలకు సమాధానం చెప్తాడు. బాల్యంలోనే శ్రీరాముడు గుహుడు లాంటి (నీచ) జాతి వారితో సహవాసం చేయడంతో, ఆయన గుణ వంతుడు అయ్యాడు. తాటకాది రాక్షసులను చంపి వీర్యవంతుడు అయ్యాడు. గురువాజ్ఞ మీరక పోవడం-జనకాజ్ఞ జవదాటక పోవడం-పరశు రాముడిని చంపక పోవడం లాంటివి ఆయన ధర్మజ్ఞుడు అని తెలుపుతాయి. అయోధ్య కాండ వృత్తాంతమంతా శ్రీరాముడిని సత్యవాది గా-దృఢవ్రతుడిగా - సచ్చరిత్రుడుగా తెలుపుతుంది. విభీషణ శర ణాగతి ద్వారా రాముడి ఆత్మవంతుడి లక్షణాన్ని బయటపెడుతుంది. ఇంద్రజిత్తుపై కోపించక పోవడం, చేజిక్కిన రావణుడిని విడిచిపెట్టడం, రాముడి జితక్రోధత్వాన్ని తెలుపుతుంది. విరోధైన రావణుడిని మెచ్చు కోవడమంటే రాముడికి అసూయలేదనే కదా. ఇలానే రాముడు కాంతియుక్తుడనీ-భయం కరుడనీ పలు సందర్భాల్లో అర్థమవుతుంది.

వాల్మీకి శ్లాఘించిన గుణాలు అసమానమైనవి. ఒక్కో గుణంలో అంతర్లీనంగా ఇంకొన్ని వుండడంతో అవి అనేకమయ్యాయి.

మనుష్యమాత్రులందు ఇవి కనపడవు. ఇట్టి సుగుణ సంపత్తికలవాడు, ఇక్ష్వాకుల మహారాజు వంశంలో, రామా రామా రామా, అని లోకులు పొగిడే రామచంద్రమూర్తి అనే పేరుగలాయన మాత్రమే. అతివీర్యవంతుడాయన. అసమానమైన-వివిధమైన-విచిత్రమైన శక్తిగలవాడు. సర్వం తెలిసినవాడు. నీతే ప్రధానం ఆయనకు. పరులకు హితమైన, ప్రియమైన మాటలు చెప్తాడు. శ్రీమంతుడు. ఎవరిపై శత్రు భావం లేకపోయినా, తనను ఆశ్రయించిన వారిని ద్వేషిస్తే, వారిని నాశనం చేసే వాడు. ఎత్తైన మూపురాలున్నవాడు.

# డియల్‌పిఓ పర్యవేక్షణలో సర్పంచ్ లకు శిక్షణ

### నాతవరం, యస్.రాయవరం, బుచ్చయ్య పేట నుండి సర్పంచులు హాజరు





విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నూతనంగా ఎన్నిక అయినటువంటి సర్పంచులకు గత నెల 22వ తారీకు నుండి ఈనెల 11వ తారీకు వరకు నర్సీపట్నం డివిజన్ స్థాయిలో జరుగుతున్న....

శిక్షణా తరగతుల్లో భాగంగా మంగళవారం బుచ్చయ్య పేట, ఎస్ రాయవరం, నాతవరం, మండలాలకు చెందినటువంటి నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచులు శిక్షణా తరగతులకు హాజరవడం జరిగింది. విస్తరణ కేంద్రం సామర్లకోట నందు శిక్షణ పొందినటువంటి మాస్టర్ ట్రైనర్స్ చే పంచాయతీ రాజ్ చట్టాలు, సర్పంచుల విధులు, పంచాయతీ కి సంబంధించిన ఆర్థిక వనరులు, గ్రామ సచివాలయాల పనితీరు మరియు సమన్వయం మరియు గ్రామ గ్రామ స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ వంటి అంశాలపై మంగళవారం ఎన్నిక అయినటువంటి సర్పంచులకు శిక్షణ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారిణి శిరీష రాణి పాల్గొన్నారు.

## టి.బి నిర్మూలన లో భాగంగా

# 'టి.బి జన ఆందోళన్' (టి.బి ముక్త్ భారత్) అనే ప్రత్యేక కార్యక్రమం

### జిల్లా క్షయ నివారణా అధికారి డా.. ఎన్.వసుంధర

అనంతగిరి : జిల్లాలో విస్తృతంగా పర్యటించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజంలో వివిధ వర్గాల సంస్థలు మరియు ప్రజలతో ప్రతీ నెలా అనగా ఫిబ్రవరి నుండి డిసెంబరు వరకు టి.బి వ్యాధి పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించటం మరియు త్వరితగతిన వ్యాధి గుర్తింపు,పరీక్ష,చికిత్స మరియు పోషణ పై ప్రభుత్వం ఇస్తున్న ఆర్థిక సహాయం గూర్చి వివరించారు, అనంతరం తల్లి పాల వారోత్సవాలు పై వైద్యాధికారులు, సిబ్బంది, మరియు ఆశావర్కర్లు కు అవగాహన కల్పించారు, తల్లి పాల వారోత్సవాలు ఆగస్టు1 నుండి 7 వరకు నిర్వహించట జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

1.తల్లి పాలు బిడ్డకు అత్యంత శ్రేష్ఠమైన ఆహారము, పుట్టిన వెంటనే 'ముర్రిపాలు'(కొలె ష్ట్రం) శిశువుకు తప్పనిసరిగా ఇవ్వవలెను.

2.పుట్టిన నుండి 6 నెలలు వరకు శిశువుకు తల్లి పాలు మాత్రమే ఇవ్వవలెను.

3. తల్లి పాలలో పోషకాలే కాకుండా వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది ఇది బిడ్డ వ్యాధుల బారిన పడకుండా కాపాడుతుంది.

4. అంతే కాకుండా తల్లి గర్భకోశం యాదాస్తితి కి వస్తుందని తెలియజేశారు.



చివరగా కోవిడ్-19 మూడవ దశ తరుము కొస్తున్న నేపథ్యంలో ప్రతీ ప్రభుత్వ ఆసుపత్రిలో కోవిడ్ టెస్టులు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. కోవిడ్ సోక కుండా ముందస్తు జాగ్రత్తలు తీసికొని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు, అనగా 1.ప్రతీ ఒక్కరూ తప్పని సరిగా మాస్క్ ధరించవలెను.

సామజిక దూరం పాటిచవలెను. 3.చేతులు సబ్బుతోగాని, శానిటైజర్ గాని పరిశుభ్రంగా కడుగు కోవలెను. 4.అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదు. 5.గుంపుగా, జన సందరం ఉన్న ప్రాంతాలకు వెళ్లకూడదు.

6.అర్హులైన అందరూ విధిగా కోవిడ్ టీకా వేయించుకోవాలని ఆమె అన్నారు.

# రైవాడ నీరు వెంటనే విడుదల చేయాలి



నీరు లేక ఎండిపోతున్న పొలాలను చూపిస్తున్న సిపిఎం నాయకులు

దేవరాపల్లి : రైవాడ నీరు ఆయకట్టు రైతులకు వెంటనే విడుదల చేయకపోతే ప్రజాఉద్యమం తప్పదని సిపిఎం స్పష్టం చేసింది మంగళవారం సిపిఎం బృందం రైవాడ ప్రాజెక్టును పరిశీలచేసి ఎండిపోతున్న వరిఆకు మళ్ళును పరిశీలించిన అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న దేవరాపల్లి మండల కార్యదర్శి సిహెచ్ రాజు చీడికాడ సిపిఎం మండల కార్యదర్శి రొంగలి దేమునాయుడు ఇ.నరసింహ మూర్తి వీలేకర్లుతో మాట్లాడుతూ రైవాడ రైతులకు సాగునీరు విడుదల చేయక పోవడం వలన రైతులు వేసిన వరిఆకు మల్లు ఎండి పోతున్నాయని తెలిపారు విత్తనాలుకు వేలాది రూపాయలకు పెట్టుబడులు పెట్టి ఆకుమల్లువేసిన తరువాత వర్షాలు పడకపోవడం రైవాడ నీరు రైతులకు విడుదల చేయకపోవడం రైతులు ఆందోళనకుగురి అవుతున్నారని తెలిపారు రైవాడ ప్రాజెక్టు రైతులు సాగునీటి అవసారాలకు నిర్మించిన ప్రాజెక్టు అని రెండు పంటలకు సాగు నీరు అందించవలసిన ప్రాజెక్టును రైతులను మోసం చేసి ఒకపంటకే సాగునీరు అందిస్తున్నారని గుర్తుచేశారు ఇప్పటికే రెండవ పంటకు నీరు దగాపడ్డ రైతులు ఈ సంవత్సరం ఒకపంటకు అయినా నీరుఇస్తారా అన్న అనుమానాలు వ్యక్తమోవు తున్నాయని తెలిపారు. విశాఖ త్రాగు నీటి అవసారాలు పేరు చెప్పి రైవాడ నీటితో విశాఖపట్నం లో వ్యవపారం చేసుకుంటున్న కంపెనీలు రైతులు గొంతు కోస్తున్నారని తెలిపారు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన రైవాడ నీరు రైతులకే ఇస్తామని పాలకుల మాటలు నీటిమూటలుగా మీగిలి పోయాయని అన్నారు ఆగస్టునేల వచ్చిన రైతులకు సాగునీరు అందకపోవడంతో చేరుకు తోటలు సైతం ఎండిపోతున్నాయని రెండవ ప్రక్కన వర్షాలు పడడం లేదని వెంటనే ఒకటి రెండు రోజుల్లో రైవాడ సాగు నీరు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు ప్రస్తుతం 105, 67 మీటార్లునీరు ఉందని వెంటనే నీరు విడుదల చేస్తే ఆకుమళ్ళుబ్రతికించు కోవచ్చునని అన్నారు లెదంటే రైతులును కూడగట్టి అందళన చేస్తామని తెలిపారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భూమి ఎ.29.71 సెంట్లు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు



విశాఖపట్నం : శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఏలియాస్ అంబికాబాగ్, మహారాణిపేట, విశాఖపట్నం దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం ప్రకారం పబ్లిష్ కాబడినది. సదరు దేవస్థానం మరియు ఇతర చరస్థిరాస్థులు దేవాదాయ ధర్మదాయ చట్టం ప్రకారం రిజిష్టరు కాబడినది. చేముడు ఎస్టేట్ మహారాణి అయిన శ్రీమతి వైరిచర్ల చంద్రమణి పట్టా మహాదేవి తేది: 20-07-1957న రిజిష్టర్డు వీలునామా నెం.65/1957 వ్రాసియుంటిరి. సదరు వీలునామాలో మహారాణిపేటలో టి.ఎస్.నెం. 105 %ఢ% 106, నందు య.2.30316చ..అ..ల స్థలమును రామాలయం స్థాపించవలసినదనియు మరియు సదరు దేవాలయం యొక్క ధూపదీపనైవేద్యముల కొరకు అనకాపల్లి టి.ఎం. వార్డులో టి.ఎస్.నెం. 66లో య.29-71 సెంట్లు భూమి (వెంకటేశ్వర భాగ్) వ్రాసియుంటిరి. సదరు దేవస్థానమునకు ముగ్గురు ట్రస్టీలను నియమించియున్నారు. వారిలో మహారాణివారి అల్లుడు గారు అయిన రాజాభీర్ ఉదిత్ ప్రతాప్ శంకర్ డియో నూ మరియు ప్రముఖ వైద్యులు పెర్రాజు గారునూ మరియు మూడవ ట్రస్టీగా న్యాయవాది ఇ.రామచంద్రరావు గారిని నియమించియున్నారు. ఆమె తదానంతరము సదరు దేవాలయము యొక్క నిర్వహణ వారి పెద్ద అల్లుడు అయినటువంటి రాజాభీర్ ఉదిత్ ప్రతాప్ శంకర్ డియో వారు చూకొనేడివారు. తదుపరి సదరు దేవాలయము పబ్లిక్ దేవాలయము అయినందున అసిస్టెంట్ కమిషనర్ దేవదాయ శాఖ, విజయనగరం వారు ట్రస్టీలను సదరు దేవాలయమును దేవదాయ శాఖకు అప్పగించవలసినదిగా కోరియున్నారు. సదరు తీర్పులో అంబికాబాగ్ మరియు అనకాపల్లిలో గల వెంకటేశ్వర భాగ్ చాలా స్పష్టముగా సదరు దేవతామూర్తులకు చెందినట్లుగా తీర్పు చెప్పియున్నారు. తదుపరి ఇన్ కంట్యాక్స్ డిపార్టుమెంటు వారు అంబికాబాగ్ ఆస్తులను మహారాణి వారి కుమార్తెలు చెల్లించవలసిన ఇన్ కంట్యాక్స్ బకాయిలు నిమిత్తం జప్తు చేసినప్పుడు ఆలయ ట్రస్టీలు విశాఖపట్నం 4వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో ఓ.ఎస్.నెం. 224/1987 కేసు వేయగా సదరు కోర్టు వారు తేది 08-07-1996న తీర్పు చెబుతూ అంబికాబాగ్ ఆస్తులు దేవాలయమునకు చెందినవైనందున సదరు ఇన్ కంట్యాక్స్ అటాచ్ మెంట్ నోటీసు కొట్టివేసియున్నారు. తదుపరి మహారాణివారి 2వ కుమార్తె అయిన రాణి కమలాదేవి 26-03-1999న గవర్నమెంటు వారికి లేఖ ద్వారా వారి తల్లి వీలునామా ద్వారా దాఖలుపర్చిన దేవాలయ భూములను కాపాడవలసినదిగా కోరియున్నారు. తదుపరి అంబికాబాగ్ దేవస్థానమును దేవదాయ ధర్మాదాయ శాఖ తన ఆధీనంలోకి తీసుకున్నది. కానీ అనకాపల్లిలో ఉన్న వెంకటేశ్వరభాగ్ భూమిని కొందరు తప్పుడు పత్రములతో వారికి హక్కు గలదని వాదించి వారికి ఉన్న రాజకీయ బలంతో కోర్టు లిటిగేషన్ సృష్టించితిరి. దాని పై హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డబ్ల్యూ .పి.13781/2003లో తీర్పు వెలువరించగా తదుపరి డిప్యూటీ తహశీల్దార్ (ఇనామ్స్) విశాఖపట్నం వారు తేది. 28-06-2018న తీర్పు చెబుతూ సదరు వెంకటేశ్వర బాగ్ తేది: 11-06-2018 భూమి దేవాలయంనకు చెందినదిగా తీర్పు చెప్పియున్నారు. సదరు భూమి ఖాళీగా ఉన్నందున ఎటువంటి ఆక్రమణలు జరుగకుండా చర్యలు తీసుకొనుచూ ఈ రోజున కార్యనిర్వహణాధికారి అయిన ఎస్. జ్యోతి మాధవి మరియు అసిస్టెంట్ కమీషనర్ శాంతి కాళింగిరి అధ్వర్యంలో దేవదాయ శాఖ వారు సదరు స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయుట జరిగినది.

సదరు ఆస్థి ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారంగా 375 కోట్లు. వివిధ కోర్టులలో దేవాలయం ఆస్తుల పై దాఖలు చేయబడిన కేసులలో దేవాలయం తరపున సమర్ధవంతముగా సీనియర్ న్యాయవాది ఎన్.వి.ఎస్. ప్రసాద్ వర్మ వాదించి దేవాలయమునకు అంబికాబాగ్ విషయంలోనూ మరియు వెంకటేశ్వర బాగ్ విషయంలోనూ అనుకూలమైన తీర్పులు వచ్చుటకు తీవ్ర కృషి చేసియున్నారు. వారు సమర్ధవంతమైన వాదనలతో ఏకీభవించిన కోర్టులు దేవాలయమునకు పూర్తి అనుకూలముగా తీర్పులు చెప్పియున్నారు.

# దివ్యాంగుల సమస్యల పై వినతి పత్రం



భీమునిపట్నం : విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ లో నూతనంగా జాయిన్ అయిన జిల్లా కలెక్టర్ మల్లికార్జు ని మర్యాదపూర్వకంగా కలిసి దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక విశాఖ జిల్లా అధ్యక్షులు కోరాడ అప్పలస్వామి నాయుడు, కార్యదర్శి కె ఎల్లాజీ వినతి పత్రం అందజేశారు. ఉద్యోగ నియామకాల్లో దివ్యాం గుల నాలుగు శాతం రిజర్వేషన్ పక్కాగా అమలు చేయాలని అలాగే దివ్యాంగుల చట్టం 2016 పటిష్టంగా అమలు చేయాలని అలాగే స్థానిక సంస్థల్లో సుప్రీంకోర్టు కల్పించిన రాజకీయ ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేసి కో ఆప్షన్ నెంబర్ లాగా అవకాశం కల్పించాలని అలాగే దివ్యాం గులకు ఐదు లక్షల రూపాయల వరకు ఎటువంటి సెక్యూరిటీ లేకుండా బ్యాంకు రుణాలు ఇప్పించి ఉపాధి అవకాశాలు కల్పిం చాలని, దివ్యాంగులకు ఆయా మండలాల్లో గృహాలు మంజూరు చేసి, నిర్మించి ఇవ్వాలని దివ్యంగా కుటుంబాలకు అంత్యోదయ రేషన్ కార్డ్ అందరికీ మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన ప్రధకానికి

## రూ.1,00,116/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్య నారాయణ స్వామివారి దేవ స్థానంలో ఎంతో ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్న దాన పధకానికి విశాఖపట్నం కు చెందిన శ్రీమతి %ఢ% శ్రీ ఉష,కృష్ణమూర్తి లు రూ.1,00, 116/- విరాళ మును దేవస్థానం పిఆర్వో కొండల రావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో జూన్ 21వ తేదీన ఉష, కృష్ణమూర్తి ల పేరున అన్నదానం జరిపించ వలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పిఆర్వో కొండలరావు దాతలను అభినం దించారు.

### 2017 నుంచి తమకు పెన్షన్ ఇవ్వకుండా

# పీఎఫ్ అధికారులు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు

### నెల్లిమర్ల జ్యూట్ మిల్ విశ్రాంత ఉద్యోగులు ఆవేదన



విశాఖపట్నం : 2017 నుంచి తమకు పెన్షన్ ఇవ్వకుండా పీఎఫ్ అధికారులు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని నెల్లిమర్ల జ్యూట్ మిల్ విశ్రాంత ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేసారు. మంగళవారం విశాఖ పీ ఎఫ్ ఆఫీస్ వద్ద మీడియాతో మాట్లాడుతూ బ్రేక్ అఫ్ డేస్ లిస్ట్ నెల్లిమర్ల జ్యూట్ మిల్ యాజమాన్యం నుంచి అందలేదనే సాకుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. తమ జీవితాం తం సేవ చేసిన నెల్లిమర్ల జ్యూట్ మిల్ యాజమాన్యం తమనుఎం జీవిత చరమాంకం లో పెన్షన్ పై ఇబ్బందులకు గురిచెయ్యడాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు.ఎప్పటినుంచొ నివాసముంటున్న తమ గృహాలను ఖాళీ చెయ్యాలని తమమీద ఒత్తిడి తెస్తున్నారని ఆరోపిం చారు.ఇప్పటికే ప్రధానికి, ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రికి,కార్మిక శాఖ మంత్రికి ఫిర్యా దులు చేస్తే సమస్య పరిష్కరించాలని ఆదేశాలు వచ్చినా అధికారులు పరిష్కరించలేదన్నారు.లోక్ అదాలత్ కు కూడా వెళ్లామని ఎక్కడా తమకు పరిష్కారం లభించ లేదని వాపోయారు. ఆకలిబాధలతో కాలం గడుపుకువస్తున్నామని తమ సమస్యలను అధికారులు సానుభూతితో పరిశీలించి తమకు న్యాయం చెయ్యాలని కన్నీటితో వేడుకున్నారు. విశ్రాంత ఉద్యోగులు పీ.జోగారావు,పైడిశెట్టి, జగన్నాధం, అప్పారావు, సత్యానారాయణ తది తరులు తమ వేదనను వెలిబుచ్చారు.

# రోడ్డు విస్తరణకు సహకరించాలి



అచ్యుతాపురం : రోడ్డు విస్తరణలో నష్టపోయిన యాజమానులకు కొత్త చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తామని అనకాపల్లి ఆర్ డిఒ సీతారామారావు అన్నారు .మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలి విస్తరణలో బాగంగా మంగళవారం బిల్డింగ్ యాజమాను లుతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ డిఒ మాట్లాడారు. రోడ్డు విస్తరణలో బాగంగా దుప్పితూరు, చోడపల్లి రెవిన్యూ పరిధిలో 1.35 ఎకరాలు భూమిని అభివృద్ధి కొరకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహ శీల్దార్ రాంబాయి, ఎంపీడీఓ కృష్ణ, సర్పంచ్ లు కూండ్రపు విమలకుమారి వెంకునాయుడు, పంచదార్ల పైడిరాజు, ఎంపీటీసి అభ్యర్థి లాలం శ్రీను, కొమ్మొజు ఈశ్వర రావు, బిల్డింగ్ యాజ మానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి లోని ఏలేరు కాలువ నుండి
# నర్సీపట్నం కి మంచినీళ్లు

**- 160 కోట్లు ఏఐఐబి నుండి తెచ్చేందుకు చర్చ**
**- సమావేశంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్**



విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : నర్సీపట్నం మున్సిపాలిటీ కి ఎండపల్లి ఏలూరు కెనాల్ నుంచి త్రాగునీరు ఇచ్చుటకు ఏఐఐబి నిధులు 160 కోట్లు సంబంధించి విశాఖపట్నం ఇర్రిగేషన్ కార్యాలయం నందు మంగళవారం ఇరిగేషన్ సూపెరిండేంట్ ఇంజనీర్ ఇతర అధికారులతో మున్సిపాలిటీ పబ్లిక్ హెల్త్ సూపెరిండేంట్ ఇంజనీర్ మరియు అధికారులు తో ఎమ్మెల్యే గణేష్ సమీక్షా సమావేశం నిర్వహించారని ఒక ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం లోని పెద్ద చెరువు లో సాగునీరుకు , త్రాగునీరుకు అందరికి నీళ్లు సరిపోయే విధంగా పెద్దచెరువు లో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కట్టడంకై రైతులు సాగునీరు, ప్రజలకు త్రాగు నీరు అందించటకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇరిగేషన్ అధికారులతోనూ,పబ్లిక్ హెల్త్ అధికారులతో నర్సీపట్నం శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ చర్చిండం జరిగిందన్నారు. మరో మూడు నెలల్లో పనులు ప్రారంభం అయ్యే విధంగా ప్రణాళిక చేయడం జరిగిందన్నారు .త్వరలో రైతులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయుడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న నాటుసారా స్వాధీనం




అచ్యుతాపురం : నాటుసారా , అక్రమ మద్యం అమ్మకానికి పాల్పడితే కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్ఐ ఉపేంద్ర అన్నారు. సోమ వారం అక్రమంగా తరలిస్తున్న నాటు సారాను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. పూడిమడక గ్రామానికి చెందిన సూరాడ రమణ అక్రమంగా నాటుసారా తరలిస్తుండగా అరెస్టు చేసి 20 లీటర్ల నాటుసారా ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ ఉపేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఎన్అర్ఇజియస్ పనులు తాణాంకు వర్తించవా

**- స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ కన్నూరు**



పరవాడ: మండలంలో తాణాం గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమలు చేయని సంబందిత అధికారు లపై చర్యలు తీసుకోవాలని తాణాం గ్రామ సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ సోమవారం విశాఖ కలక్టరేట్ లో జరిగిన స్పందన కార్యక్రమంలో పిర్యాదు చేశారు. తాణాం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఫిబ్రవరి 2020-21 సం,,వరకు పనులు చేశారని, ఆ తర్వాత మార్చి నుంచి ఉపాధి పథకం పనులను తాణాం గ్రామంలో నిలుదల చేయటం జరిగిందని,ఈ విషయంపై సంబందిత మండల స్థాయి అధికారులకు పిర్యాదు చేసినా స్పందన లేదుఅని అన్నారు. ఎన్ అర్ ఇజియస్ పనులు లేక తాణాం గ్రామంలో ఉన్న సుమారు 500 మంది ఉపాధిహామీ కూలీల బతుకులను రోడ్డున పడేసారని వాపోయారు. మండ లంలో మిగతా గ్రామాలలో కూలీలు ఉపాధిహామీ పథ కంలో పనులు చేసుకుంటూ వారి జీవన ప్రమాణాలను పెంచు కుంటున్నారని, అధికారుల నిర్లక్ష్య ధోరణి వలన గతంలో ఈ పథకంలో పనిచేసిన మా గ్రామానికి చెందిన కూలీలకు 20 రోజుల వేతనం కూడా ఇవ్వలేదని అన్నారు. కాబట్టి ఈ విషయాలన్నింటి పైన సమగ్రమైన విచారణ జరిపించి సంబందిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని,మా తాణాం గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులు అమలు జరిగేలా చూసి కూలీల జీవితాలకు భరోసా కల్పించాలని ఈ సందర్భంగా సర్పంచ్ కన్నూరు దేవి వెంకటరమణ కోరారు.

### బహుజన సమాజ్ పార్టీ
### ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన
### ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర అధ్యక్షుడు పరంజ్యోతికి ఘన స్వాగతం



విశాఖపట్నం : అంబేడ్కర్ భవన్ లో బహుజన సమాజ్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన ప్రముఖ న్యాయవాది, రాష్ట్ర అధ్యక్షుడు బీ.పరంజ్యోతికి ఘన స్వాగతం లభించింది .బహుజన సమాజ్ పార్టీ విశాఖ ఉత్తర నియోజక వర్గ అధ్యక్షుడు చింతాడ ప్రదీప్ ఆధ్వర్యంలో ఎన్ ఏ డీ నుంచి మద్దిలపాలెం,ఆంధ్ర యూనివర్సిటీ మీదుగా జిల్లా కోర్ట్ వద్ద గల జ్యోతి రావు పూలే విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన అనంతరం తిరిగి ర్యాలీ డాబాగార్డెన్స్ అంబెడ్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబెడ్కర్ కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి అంబెడ్కర్ భవన్ వద్దకు ర్యాలీ గా చేరుకున్నారు.ర్యాలీ పొడవునా పార్టీ కార్యకర్తలు అధ్యక్షుడు పరంజ్యోతి పై పూల వర్షం కురిపించి, జై భీం నినాదాలతో హోరెత్తించారు.

ఈ ర్యాలీ లో దాదాపు ఏభై కార్లు,వంద ద్విచక్రవాహనాలతో కార్యకర్తలు ఉత్సహంగా పాల్గొన్నారు. అనంతరం అంబెడ్కర్ భవనంలో జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశంలో పలువురు నాయకులు పాల్గొని బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.యువ నాయకుడు చింతాడ ప్రదీప్ సమర్ధవంతంగా నిర్వహించిన ఈ సమావేశం ఏర్పాట్లపై పలువురు ప్రశంసించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ లు ఎమ్.బాలయ్య, మల్లికల్,సంపద రావు,చిత్రసేన,ఉపాధ్యక్షుడు గౌతమ్ కుమార్,ప్రధాన కార్యదర్శులు పుష్ప రాజ్, తిరుపతి రావు, కోశాధికారి కాకి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు బోని కృష్ణ,జిల్లా ఇంచార్జి దాలిరాజు, సీనియర్ నాయకుడు తాడి సత్యనారాయణ, జీవీఎంసీ 47 వ వార్డు ఇంచార్జి చింతాడ అనురాధ,48 వార్డు అధ్యక్షుడు ఎస్.శ్రీను, 46 వ వార్డు అధ్యక్షుడు శ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సీవేరి దొన్ను దొరకి టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులుగా నియమించినందుకు
**అభినందనలు తెలుపుతున్న బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు**



అనంతగిరి : సివేరి దొన్నుదొర్ర కి మంగళవారం నారా చంద్ర బాబునాయుడు రాష్ట్ర గిరిజన ఎస్టీ సెల్ అధ్యక్షులుగా నియమించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, ప్రసన్నకుమార్, రఫీ, సింహాద్రి, విజయ్ కుమార్, రాంబాబు, సత్తిబాబు, అందరూ వార్డు సభ్యులు సీవేరి దొన్ను దొరకి అభినందనలు తెలుపుతూ ఈ అవకాశం ఇచ్చిన తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆసుపత్రిని సందర్శించిన బీజేపీ నేతలు



ఆసుపత్రిని సందర్శిస్తున్న బీజేపీ నాయకులు

గొలుగొండ : గొలుగొండ మండల బిజెపి అధ్యక్షుడు గుమ్ముడు గణేష్ కార్యవర్గంతో కలసి మంగళవారం గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వ్యాక్సిన్ వివరాలను వైద్యాధికారిణి అడిగి తెలుసుకున్నారు. గొలుగొండ మండల పరిధిలో ఇప్పటి వరకు 6వేల మందికి వ్యాక్సిన్ వేయడం జరిగిందని వైద్యాధికారి తెలిపారు.



పెద్దాపురం పట్టణం మరిడమ్మ అమ్మవారి గుడి వద్ద ఉన్న వాకింగ్ ట్రాక్ వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్ చైర్ చైర్మన్లు నెక్కంటి సాయి ప్రసాద్, కనకాల మహాలక్ష్మి, కమిషనర్ జి.సురేంద్ర.

# అప్పన్న సేవలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివ శంకర్ రెడ్డి



సింహాచలం : విశాఖపట్నం ప్రిన్సిపల్ బాధ్యతలు చేపట్టేముందు శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారిని మంగళవారం నాడు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శివ శంకర్ రెడ్డి దర్శించుకున్నారు సింహగిరి కి చేరుకున్న వీరికి ఆలయ అధికారులుఆయనకు స్వగతం పలికి దర్శనం అనంతరం వేదఆశీర్వాదాలు అందించి అధికారులు స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# తప్పిపోయిన 17 ఏళ్ల యువకుడు



దేవరాపల్లి : ఎస్ రాయవరం మండలం భీమ వరం గ్రామానికి చెందిన 17 ఏళ్ల యువకుడు తప్పి పోయిన యువకుడు కోసం తండ్రి రాజారావు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ పి. సింహాచలం తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు స్థానిక విలేకరులకు మంగళ వారం తెలిపారు. మండలంలోని పెదనందిపల్లి గ్రామానికి చెందిన వడ్లమూరి రామారావు ఇంటికి రాజారావు కుమారుడు వడ్లమూరి కిషోర్ కుమార్ 17 సంవత్సరాలు ఇటీవల వచ్చాడు. ఈ నెల 30న బయటకు ఆడుకోవడానికి వెళ్తానని చెప్పి వెళ్లిన ఆ యువకుడు అప్పటి నుంచి కనిపించక పోవడంతో రామారావు ఈ విషయాన్ని తండ్రికి తెలియజేశారు. దీంతో యువకుడు కోసం అన్నిచోట్లా గాలించినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. యువకుడి ఆచూకీ ఎవరికైనా తెలిస్తే తమకు తెలియజేయాలని ఎస్ఐ కోరారు.

# పారిశుధ్య పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత



పనులు చేయిస్తున్న సర్పంచ్

మాకవరపాలెం : మండల కేంద్రమైన మాకవరపాలెంలో పారిశుద్య పరిశుభ్రత కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు సర్పంచ్ అల్లంపల్లి శిరీష అన్నారు. ఆమె స్థానిక అంబేద్కర్ కాలనీలో పర్యటించి మురుగు కాలువలను పరిశీలించారు. మురుగు కాలుల్లో పూడిక వేయడం వర్షం పడితే మురుగునీరు ఇళ్లల్లోకి రోడ్డుపైన ప్రవహిస్తుందని కాలనీ వాసులు సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించి సర్పంచ్ ఉపాధి హామీ పథకం ద్వారా మురికి కాలువలు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## పారామెడికల్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని తాళ్లవలస పిహెచ్సి లో నిరసన



భీమునిపట్నం : ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పారామెడికల్ సిబ్బందిని క్రమబద్ధీకరణ చేయాలని సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న నిరసన మంగళవారం 65 వ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తాళ్లవలస పి హెచ్ సి పరిధిలో కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లు మరియు ల్యాబ్ టెక్నీషియన్ స్టాఫ్ నర్సులు ఆశా కార్యకర్తల తో నిరసన తెలియజేశారు. ఇందులో భాగంగా....

హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాస రావు, తారకేశ్వర రావు, ఉమా మహేశ్వరి, మహాలక్ష్మి కనక మహాలక్ష్మి, అనిత శ్రీలత మొదలగు కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు.



పెద్దాపురం బంగారమ్మ గుడి వద్ద నూతనం గా 70 లక్షలతో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ పనులను పరిశీలించిన స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నియోజకవర్గ ఇంచార్జ్ దవులూరి దొరబాబు, పెద్దాపురం చైర్మన్ తులసి మంగతాయారు, వైస్ చైర్మన్ లు నెక్కంటి సాయి, కనకాల మహాలక్ష్మి, నాయకులు అధికారులు తదితరులు

## మురిపాలు కన్నా ముర్రుపాలు మిన్న అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు



విశాఖపట్నం : తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అర్బన్-2 ప్రాజెక్ట్ మద్దిలపాలెం సెక్టార్లో గల కెఆర్ఎం కాలనీ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ శ్రీలత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఆర్.రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అంగన్వాడీ టీచర్ ఆర్.సుబ్బలక్ష్మి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, మహిళా పోలీస్ సిహెచ్.అలేఖ్య, ఏఎన్ఎం, సత్యవేణి, ఆషా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్యదేవుని నిత్యాన్నదాన పథకానికి రూ.51,116/- విరాళం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఏలేశ్వరం వాస్తవ్యులు వాడ్రేవు విశ్వ సుందరరావు శ్రీమతి లక్ష్మి దంపతుల కుమార్తెలు పేరున రూ. 51,116/- విరాళము ను దేవస్థానం ఏఈవో దామెర కృష్ణారావు కు అందజేసి ప్రతీ సంవత్సరం దీనిపై వచ్చు వడ్డీతో కార్తీక బహుళ పంచమి మరియు జ్యేష్ఠ బహుళ చవితి రోజులలో అన్నదానం చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా దాతలను ఏఈవో కృష్ణారావు అభినందించారు.

# సమస్యకు తక్షణమే పరిష్కారం

- 'గుడ్ మార్నింగ్ గంకల' ఈ కార్యక్రమానికి విశేష స్పందన
- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం
- 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు





కంచరపాలెం : వార్డు పరిధిఏ నా ఇల్లు.. ప్రజలే నా కుటుంబ సభ్యులు.. స్థానిక సమస్యల పరిష్కారం లోనే ఆనందం దాగి ఉందన్న నినాదంతో ప్రజాసేవలో సాగిపోతున్న గ్రేటర్ విశాఖ 48 వ వార్డు బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు ప్రజలకు మరింత సేవ చేసేందుకు, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు 'గుడ్ మార్నింగ్ గంకల' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రారంభించిన నాటినుండి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. ప్రతినిత్యం ఉదయం వార్డులో ఉన్న సమస్యలను స్థానికులు గుర్తించి 'గుడ్ మార్నింగ్ గంకల' కార్యక్రమం ద్వారా సమస్యలను కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు కు తెలియజేస్తున్నారు. సమస్యను తెలుసుకున్న మరుక్షణమే సంబంధిత జీవీఎంసీ అధికారులతో మాట్లాడి ఆ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో వారే దగ్గర ఉండి సమస్య పరిష్కారంలో పాలుపంచుకుంటున్నారు. ఇందులో భాగంగా

మంగళవారం ఉదయం 8:00గంటలకు 'గుడ్ మార్నింగ్ గంకల' కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ విశాఖ 48వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు ఇందిరానగర్-3 గ్రామము లో చేతి పంపు (బోరింగ్)37/56 పాడైపోవడం వలన స్థానికులు దానిని మరమ్మతు చేయవలసింది గా కోరగ వెంటనే మరమ్మతు చేయడం జరిగింది. .సమస్యకు వెంటనే స్పందించి పరిష్కరించి నందుకు స్థానికులు ధన్యవాదాలు తెలియజేసారు.

## మా బాధ్యత సాయం చేయడం అంటున్న అరకు ఎంపీ మాధవి దంపతులు



సాయం చేస్తున్న ఎంపీ భర్త శివప్రసాద్

కొయ్యూరు : సాయం చేయడం మా బాధ్యత అంటున్న అరకు ఎంపి దంపతులు. జికేవీధి మండలం పారికల గ్రామాని చెందిన కొర్రఅను(8) అనే గిరిజన బాలిక జులై 29న ప్రమాదవశాత్తు అరుగు నుండి కింద పడిపోవడం వలన మోచేయి ఎముక విరిగిపోయింది. ఎముక విరగ్గా శస్త్రచికిత్స కొరకు చింతపల్లి, నర్సీపట్నం ఆసుపత్రుల్లో చికిత్స కాకపోవటంతో జులై 31న విశాఖపట్నం వెళ్లారు. కుటుంబం ఆర్థికంగా, వెనుకబాటు తనంతో పాటుగా పాపకు ఆరోగ్యశ్రీలో కూడా పేరు లేకపోవటంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో అయోమయంలో పడ్డారు. ఆరోగ్యశ్రీలో పేరు లేక శస్త్ర చికిత్స చేయలేదనే శీర్షిక సామాజిక మాధ్యమాల ద్వారా విషయం తెలుసుకొని, చలించిపోయిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి, ఆమె భర్త నేను సైతం ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ శివ ప్రసాద్ చలించిపోయారు. ఈ సందర్భంగా శివప్రసాద్ డిఎంఅండ్‌హెచ్‌ఒ, ఆరోగ్యశ్రీ అధికార్లతో అనేక సార్లు ఫోన్ ద్వారా మాట్లాడుతూ సర్జరీ కోసం అన్ని సమకుర్చి ఈ నెల 1వ తేదీన అపోలో ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ కార్డ్‌లో పాప పేరు చేర్పించి, 2వ తేదీ సాయంత్రం అపోలో హాస్పిటల్‌లో శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేయించారు. ఈ మేరకు మంగళవారం శస్త్రచికిత్సనంతరం పాపను పరామర్శించడానికి ఆసుపత్రికి వెళ్లి, బాలిక ఆరోగ్య వివరాలు తెలుసుకుని, రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా అరకు ఎంపీ దంపతులకు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో...

శ్రీరామ్‌మూర్తి, వైసిపి జోనల్ కోఆర్డినేటర్ బుర్లి హరిలాల్‌కనియ, హరనాథ్, అనిల్, ఖాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ కార్మికులకు మద్దతుగా సీఐటీయూ ధర్నా

పెద్దాపురం : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా, ఢిల్లీలో ఆగస్టు 2,3 తేదీలల్లో ఆందోళన నిర్వహిస్తున్న కార్మికులకు మద్దతుగా పెద్దాపురం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ సెంట్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింతల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు డి.క్రాంతి కుమార్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం 2రోజుల పాటు డిల్లీలో ధర్నా నిర్వహించాలని నిర్ణయించి డిల్లీ చేరుకుంటే దేశ ద్రోహులు నిర్భందించినట్టు రైల్వే స్టేషన్‌లోనే ఆపేయడం దారుణమణారు. ఉండడానికి బుక్ చేసుకున్న హోటల్స్ కూడా రద్దు చేయించారని అన్నారు. డిల్లీ నుండి విశాఖపట్నం వరకూ వచ్చి స్టీల్ ప్లాంట్ ని అమ్మవచ్చుగాని, విశాఖపట్నం నుండి డిల్లీ వెళ్లి ధర్నా చేయకూడదా అని ప్రశ్నించారు. ఎన్నోత్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ను అమ్మకంపెట్టడం అంటే తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని అమ్మకం పెట్టడమే అన్నారు. కేంద్రంలో బిజెపి తెలుగు ప్రజల జీవితాలతో ఆటలాడుకుంటుందని విమర్శించారు. డివిడెంట్‌ల రూపంలో కేంద్రప్రభుత్వం పెట్టిన పెట్టుబడికన్నా ఎక్కువ స్టీల్ ప్లాంట్ నుండి సంపాదించుకున్నారని అన్నారు.

కోర్టులో కార్మికులకు ఎటువంటి సంబంధం లేదని కేంద్రం చెప్పడం విడ్డూరమని, కార్మికుల రక్తమాంసాలతోనే స్టీల్ ప్లాంట్ అభివృద్ధి అయ్యిందని గుర్తించాలని విజప్తి చేశారు. అన్ని సంఘాలు, పార్టీలు రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్. సూరిబాబు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తాడిశెట్టి గంగాధరరావు, లంకా చంటి, పెదిరెడ్ల విష్ణు, కందికట్ల దుర్గ, బైలపూడి రాంబాబు, జోకా సూర్యనారాయణ, భాష, రొంగల రమేష్, రమేష్, దాసరి వెంకటరత్నం, ఆర్. వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5 న ధర్నా జయప్రదం చేయండి

### ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ పిలుపు



పెద్దాపురం : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 5 వ తేదీ విజయవాడలో సిఐటియు ఆద్వర్యంలో జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయాలని ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు చింత సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం సంఘం అధ్యక్షులు తాడిశెట్టి గంగాదర రావు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారం వచ్చిన దగ్గర నుండి ఒక్క క్లైమ్ కూడా విడుదల చేయ్యలేదని అన్నారు. కోట్లాది రూపాయలు క్లైమ్ లు పెండింగ్ లో ఉంటే కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. ఇతర పథకాల పేరుతో భవన నిర్మాణ కార్మికులు పోరాడి సాధించుకున్న పథకాన్ని పక్కన పెట్టారని అన్నారు. సంక్షేమ బోర్డు కమిటీ వేశారని, సంతోషయమని కానీ క్లైమ్ లు ఎందుకు పక్కన పెట్టారో చెప్పాలని ప్రశ్నించారు. కోర్టు చీవాట్లు పెడితే తప్ప స్పందదించ లేక పోయారని అన్నారు. పెండింగ్ క్లైమ్ ల కోసం ఆగష్టు 5 న విజయవాడలో జరిగే ధర్నాలో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. 9 వ తేదీన సేవ్ ఇండియా పేరుతో తహశీల్దారు కార్యాలయాల దగ్గర జరిగే ధర్నాల్లోనూ భవన నిర్మాణ కార్మికులు పాల్గోవాలని కోరారు.

ఈ సమావేశంలో సిఐటియు నాయకులు క్రాంతి కుమార్, సూరిబాబు, పోతాబత్తుల చిన్నిబాబు, లంకా చంటి, సూర్యనారాయణ, పెదిరెడ్ల విష్ణు, భాషా, రమేష్, బూసారి శ్రీను, రొంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నామినేటెడ్ పదవులలో భాగంగా నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమితులైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజును సీతమ్మధారలోని కార్యాలయంలో 14 వ వార్డు కార్పొరేటర్ కటారి అనిల్ కుమార్ రాజు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నర్సీపట్నం సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ పృథ్వీ.





ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ & వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన డాక్టర్ మళ్ళా విజయప్రసాద్ ను సీతమ్మధార లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పూల గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేస్తున్న రంజిత్ ప్రాపర్టీస్ అండ్ డెవలపర్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్

## సజ్జల రామకృష్ణారెడ్డి, లేళ్ల అప్పిరెడ్డి ని కలిసిన వైసీపీ మహిళా నాయకులు లక్ష్మి



మాధవధార : తాడేపల్లిలో గల వైసీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సలహాదారులు వైసీపీ సీనియర్ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యుడు లేళ్ల అప్పిరెడ్డి ని విశాఖ ఉత్తర నియోజకవర్గం సీనియర్ మహిళ నాయకులు ఎమ్.లక్ష్మి మంగళవారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.విశాఖ ను పరిపాలన రాజధానిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తరుణంలో సజ్జలకు ఆమె అభినందనలు తెలిపారు.విశాఖను ప్రధమ స్థానంలో ఉంచేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి విశాఖ ప్రజలు మరచిపోలేరని అన్నారు.మహిళల భద్రతకు ముఖ్యమంత్రి పెద్ద పీట వేస్తున్నారని,ముఖ్యంగా విశాఖ మేయర్ స్థానం మహిళకు కల్పించి మహిళా పక్షపాతీగా జగన్మోహన్ రెడ్డి చరిత్రలో నిలిచారాని అన్నారు.విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె.కె.రాజుకు నెడ్ క్యాప్ చైర్మన్ గా నియమించడం పట్ల హార్షం వ్యక్తం చేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ఆమెను సజ్జల రామకృష్ణారెడ్డి,లేళ్ల అప్పిరెడ్డి అభినందించారు.

# శభాష్ సింధు.. కేంద్రమంత్రుల సన్మానం

దిల్లీ: టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించి స్వదేశానికి తిరిగి వచ్చిన స్టార్ షట్లర్ పీవీ సింధును పలువురు కేంద్రమంత్రులు సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, నిర్మలా సీతారామన్, అనురాగ్ ఠాకూర్, నిశిత్ ప్రమాణిక్ పాల్గొని సింధు క్రీడా ప్రతిభను కొనియాడారు. కఠోర శ్రమకు ప్రతిఫలంగా సింధు వరుసగా రెండోసారి ఒలింపిక్ పతకం సాధించడం గర్వకారణమని కిషన్‌రెడ్డి ప్రశంసించారు. నిరంతర సాధన, పట్టుదల, కుటుంబ సహకారం, కోచ్, సహాయకుల మద్దతుతో సింధు ఈ అపూర్వ విజయాన్ని సొంతం చేసుకుందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అభినందించారు. యువతకు సింధు ఆదర్శమని సమాచార, ప్రసారాల శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ ప్రశంసించారు. భారత్ నుంచి మెరిసిన గొప్ప ఒలింపియన్లలో సింధు కూడా ఒకరని ఆయన కొనియాడారు.



# సీఎం జగన్‌ను కలిసిన తూర్పు నావికా దళం అధికారి



అమరావతి: తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ అజేంద్ర బహదూర్‌సింగ్ మంగళవారం ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా సీఎం జగన్‌తో పలు విషయాలు ముచ్చటించారు.

# విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మడం సబబు కాదు

## - ఉక్కు కోసం ప్రజలు త్యాగం చేసిన భూములను ప్రైవేటు కంపెనీలకు ఎలా కట్టబెడతారు

## - విశాఖ పార్లమెంటు టీడీపీ అభ్యర్థి శ్రీ భరత్



న్యూ ఢిల్లీ : విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఢిల్లీలో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు చేస్తున్న నిరసన కార్యక్రమంలో విశాఖ తెలుగుదేశం పార్లమెంట్ అభ్యర్థి భరత్ పాల్గొన్నారు. క్యాపిటివ్ మైన్స్ లేకపోయినప్పటికీ లాభాల్లో నడుస్తున్న ఒక సంస్థను సద్వినియోగం చేసుకోకుండా ప్రైవేటీకరణ చేస్తామనడం భావ్యంకాదన్నారు. ఇక్కడ ప్రజలు మరియు ఉద్యోగుల మనోభావాలను రాష్ట్రప్రభుత్వం కేంద్రానికి తెలిజేయకపోవడం సరికాదన్నారు. ప్రైవేటీకరణ చేయడం తప్పు కాదు, కానీ లాభాల్లో నడవ గలిగే విశాఖ స్టీల్ ప్లాంటును అమ్మడం తప్పనే అభిప్రాయం వ్యక్తం చేశారు. విశాఖ స్టీల్ ప్లాంటుకు బందీ గనులు కేటాయించి, వడ్డీ వేటు తగ్గించి, రెండు సంవత్సరాలలో లాభాల్లో నడవని పక్షంలో అప్పుడు ప్రైవేటీకరణ చేయాలని ఆయన సూచించారు. ముందుగా లాభాల్లో నడవని ప్రభుత్వ రంగ సంస్థలపై దృష్టి పెట్టి వాటిని ప్రైవేటీకరించాలని, అంతేకానీ లాభాల్లో నడుస్తున్న సంస్థలను అమ్ముతామనడం సబబు కాదన్నారు. అలాగే నిర్వాసితులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. భూములు త్యాగం చేసి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఇక్కడి ప్రజలకు ఎందుకు అన్యాయం చేస్తున్నారని ప్రశ్నించారు. ప్రైవేటు కంపెనీలకు ఆ భూములు ఎలా కట్టబెడతారన్నారు. లక్షల కోట్లు విలువ చేసే వేల ఎకరాల భూములను స్టీల్ ప్లాంట్ కొరకు త్యాగం చేసిన ప్రజలకు ఉద్యోగాలు ఇవ్వని పక్షంలో వారి భూములను వారికి తిరిగి ఇచ్చేయాలన్నారు. భూసేకరణ చేసిందే రాష్ట్రప్రభుత్వమని, రాష్ట్ర ప్రభుత్వం సమ్మతం లేకుండా కేంద్రం ఎలా ఏకపక్ష నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఘాటుగా ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, మరియు రాష్ట్ర టిడిపి నాయకులు పాల్గొన్నారు.




# కె.కె రాజు ని కలిసిన సన్యాసి పాత్రుడు, శివప్రసాద్



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ మరియు విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ని చింతకాయల సన్యాసి పాత్రుడు మరియు కె.శివప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించారు.అనంతరం బుధవారం జరగబోయే డీసీసీబి చైర్ పర్సన్ చింతకాయల అనిత ప్రమాణ స్వీకారానికి హాజరు కావలసినదిగా కోరారు.

# తల్లి పాల ఆరోగ్యంపై గీతం వైద్య విద్యార్థుల ర్యాలీ




సాగర్‌నగర్ : ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తల్లి పాలు అత్యంత ఉపయోగకరంగా నిలుస్తాయని ఈ దృష్ట్యా తల్లి పాల సంస్కృతిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని గీతం విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జ్యోతి పద్మజ పిలుపునిచ్చారు. తల్లి పాల వారోత్సవాల సందర్భంగా జిమ్‌సర్ ఆస్పత్రి ప్రాంగణంలో, స్థానిక మధురవాడ శిల్పారామం సమీపంలో వైద్య మరియు నర్సింగ్ విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీని మంగళవారం ప్రిన్సిపాల్ ప్రారంభించారు. తల్లి పాలు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని పాలు ఇవ్వడం వల్ల బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యానికి మంచిదన్నారు. జిమ్‌సర్ చిన్నపిల్లల వైద్య విభాగం అధిపతి డాక్టర్ హరిశ్చంద్ర మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వవలసి ఉండగా దేశంలో కేవలం 55 శాతం మంది పిల్లలకు మాత్రమే తల్లిపాలు దక్కుతున్నాయని వివిధ సర్వేల్లో వెల్లడైందన్నారు. బిడ్డ పుట్టిన తరువాత తల్లి నుంచి మూడు రోజుల పాటు అందే తల్లి పాలు చిక్కగా పోషక పదార్థాలతో ఉంటాయని వీటిని అందించటం తప్పనిసరి అని అన్నారు. తల్లి పాల వల్ల రోగ నిరోధక శక్తి పెరగటంతో పాటు జీర్ణాశయ సంబంధ సమస్యలు తక్కువగా ఉంటాయని వెల్లడించారు. ఉద్యోగం చేసేవారు సైతం తల్లి పాల సంస్కృతిని విడనాడకుండా కొనసాగించాలని ఆయన సూచించారు. ర్యాలీలో డాక్టర్ తారాకేశ్వరరావు, డాక్టర్ నిఖిల్, డాక్టర్ పవన్ తదతరులుతో పాటు పెద్ద సంఖ్యలో వైద్య విద్యార్థులు, గీతం స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు. ర్యాలీలో పోషకాహారలోపం తప్పిద్దాం-తల్లిపాలు ఇప్పిద్దాం, డబ్బాపాలు వద్దు- తల్లిపాలు ముద్దు, చనుబాల పోషణ ఆరోగ్యానికి రక్షణ అనే నినాదాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు.

# భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి

- క్రీడాకారులకు ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం
- తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు క్రీడలలో ప్రోత్సహించాలి
- బాక్సింగ్ క్రీడాకారులను అభినందించిన మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : జులై 23 నుంచి 28 వరకూ హర్యానాలోని సోనేపట్ లో జరిగిన 4వ జూనియర్, యూత్ నేషనల్ ఛాంపియన్ షిప్ బాక్సింగ్ పోటీల్లో 8 మంది ఏపీ బాక్సర్లు పతకాలు సాధించారు. వీరు సాధించిన విజయం పట్ల రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంతోషం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన బాక్సర్లను మంత్రి అభినందించారు. భవిష్యత్తులో వీరు మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈసంధర్భంగా ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ చూపిన చొరవను మంత్రి అభినందించారు. ఈసంధర్భంగా మంత్రి ముత్తంశెట్టి మాట్లాడుతూ క్రీడాకారులు అన్ని పోటీల్లో రాణించేందుకు ఏపీ ప్రభుత్వం అన్ని అవకాశాలు కల్పిస్తోందని అన్నారు. వైఎస్‌ఆర్ క్రీడా పురస్కారాలు కూడా ప్రకటించి వారిని క్రీడల వైపు ప్రోత్సహిస్తోందన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు చదువు మాత్రమే కాకుండా క్రీడలవైపు కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈపోటీల్లో జూనియర్ విభాగంలో అయిదు కాంస్య పతకాలు, యూత్ విభాగంలో ఒక రజతం, రెండు కాంస్య పతకాలు ఏపీ బాక్సర్లు సాధించారు. యూత్ విభాగంలో విజయం సాధించిన బాక్సర్లు త్వరలో జరిగే ఏషియన్ యూత్ ఛాంపియన్ షిప్ పోటీలకు సన్నద్ధమవుతున్నారు. మంత్రిని కలిసినవారిలో ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వరరావు, జిల్లా స్పోర్ట్స్ డైరెక్టర్ ఎన్. సూర్యారావు, ఏపీ బాక్సింగ్ సెక్రటరీ లక్ష్మణ్ దేవ్, ఏపీ బాక్సింగ్ వైస్ ప్రెసిడెంట్ డి. రామకృష్ణా రెడ్డి, బాక్సింగ్ కోచ్ లు తదితరులు ఉన్నారు.

# శ్రీవారి సేవలో మంత్రి బొత్స, పలువురు ప్రముఖులు



తిరుమల: మంత్రి బొత్స సత్యనారాయణ తిరుమల వేంకటేశ్వర స్వామిని మంగళవారం వేకువజామున దర్శించుకున్నారు. అక్కడి నుంచి కాణిపాకం వినాయకుడిని దర్శించుకుని తిరుచానూరు చేరుకున్నారు. మంత్రికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. మంత్రి అమ్మవారి దర్శనాంతరం మొక్కలు చెల్లించుకున్నారు. మంత్రి పర్యటనలో సూపరింటెండెంట్ శేషగిరి, వీజీఓ మనోహర్, ఏవీఎస్ఓ వెంకటరమణ, ఆగమ సలహాదారు శ్రీనివాసాచార్యులు తదితరులు ఉన్నారు.

పలువురు ఎమ్మెల్యేలు కూడా..

ఈ సమయంలోనే శ్రీవారిని ధర్మవరం ఎమ్మెల్యే పెద్దారెడ్డి, ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, గుంతకల్లు ఎమ్మెల్యే వెంకటరామి రెడ్డి, అపోలో చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి దంపతులు దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందచేసారు. దర్శనానంతరం ఆలయం వెలుపల ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడారు.

# ఆనందయ్య మందుకు 'ఆయుష్' అంగీకారం




అమరావతి: ఆనందయ్య తయారు చేసిన మందును కరోనా చికిత్సలో భాగంగా ఉపయోగించేందుకు రాష్ట్ర ఆయుష్ శాఖ సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిందని ఆనందయ్య తరపు న్యాయవాది ఎన్.అశ్వనీకుమార్ హైకోర్టుకు నివేదించారు. ఈ మందుకు పేరు ఖరారు చేయాల్సి ఉందన్నారు. ఆక్సిజన్ స్థాయిలు పెరిగేందుకు కరోనా రోగుల కంట్లో వేసే ఐ డ్రాప్స్‌కు ఆమోదం తెలిపే విషయంలో చర్చలు జరుగుతున్నాయని, ఇందులో కొంత పురోగతి ఉందని వివరించారు. విచారణను వాయిదా వేయాలని కోరారు. ఇందుకు అంగీకరించిన హైకోర్టు తదుపరి విచారణను ఈనెల 24కి వాయిదా వేసింది.

ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ అరూప్‌కుమార్ గోస్వామి, న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. తాను తయారు చేసిన మందుల పంపిణీకి అనుమతినిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ బొనిగె ఆనందయ్య హైకోర్టులో పిటిషన్ వేశారు. ఇదే అభ్యర్థనతో మరికొందరు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన విషయం తెలిసిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com